సూర్య 17వ వసంతంలోకి... www.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

గురువారం | 16 నవంబర్ 2023 | హైదరాబాద్

సంపుటి 17 | సంచిక 25

| పేజీలు 8+12 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం - శరత్ ఋతువు, కార్తీక మాసం శుక్ల తదియ మ.12.54, మూల తె.3.37 వర్జ్యం. ఉ.11.59 నుంచి 1.33 వరకు తిరిగి తె.2.04 నుంచి 3.37 వరకు
రాహుకాలం మ.1.30 నుంచి 3.00 వరకు, దుర్ముహూర్తం ఉ.9.52 నుంచి 10.37 వరకు తిరిగి మ.2.21 నుంచి 3.06 వరకు

అనేక ఆటుపోట్ల మధ్య తెలంగాణ రాష్ట్ర సంక్షేమం కోసం ఆవిర్భవించిన బిఆర్ఎస్ చరిత్ర... ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలి దళారీ వ్యవస్థతో కొనసాగిన కాంగ్రెస్ పార్టీ చరిత్ర ప్రజల ముందే ఉంది పార్టీలచరిత్రను చూసి ప్రజలు ఓట్లు వేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్ పిలువునిచ్చారు. దగుల్బాజీ కాంగ్రెస్‌కు ఓటర్లు వివేచనతో బుద్ధి చెప్పాలని రాష్ట్ర ముఖ్యమంత్రి, భారత రాష్ట్ర సమితి పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పిలువునిచ్చారు. ఆ పార్టీ అధికారం కోసం అర్రులు చేస్తూ లెక్కకు మిక్కిలి ఇస్తున్న వాగ్దానాలు చూస్తే నవ్వొస్తుందని, అవి వారి అవివేకానికి ప్రబల నిదర్శనం అని మండిపడ్డారు. ఇదేమీ సినిమా మ్యాట్నీ షో కాదని, ఎవడో చెప్పిండని ఓటేస్తే ఆ ఓటే మనల్ని కాటేస్తదని, అందుకే జాగ్రత్త అని మనవి చేస్తున్నా అని కేసీఆర్ స్పష్టం చేశారు.




3లో

# చరిత్రలు చూసి ఓటు వేయండి

## కాంగ్రెస్ వస్తే ధరణి బంగాళాఖాతంలోకి

- సంక్షేమంలో మనమే నెంబర్‌వన్
- కాంగ్రెస్ వస్తే దళారీ వ్యవస్థ వస్తుంది
- కర్నాటకల గట్ల, తెలంగాణల గిట్లనా
- అధికారం కోసం అంతగా దిగదారుడు ఏంది
- కరెంట్‌పై కపట నాటకాలు
- దగుల్బాజీ కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పండి
- వాళ్ల వాగ్దానాలు చూస్తే నవ్వొస్తుంది
- రాజకీయాలంటే వెటకారమా?
- ఆలోచించి ఓటేయండి
- బిఆర్ఎస్‌ను ఆశీర్వదించండి
- సంక్షేమ పథకాలకు కాంగ్రెస్ శఠగోపమే
- ప్రజా ఆశీర్వాద సభలో సిఎం కేసీఆర్

# ఆదివాసీల కోసం పీవీటీజీ

- ఝార్ఖండ్‌లో ప్రారంభించిన ప్రధాని మోడీ
- పీఎం కిసాన్ 15వ విడత నిధుల విడుదల
- 8 కోట్ల రైతుల ఖాతాల్లో రూ. 2 వేలు చొప్పున జమ





6లో

*రైతులకు పెట్టుబడి సాయం కోసం కేంద్రం అందిస్తున్న ప్రధాన్ మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి 15వ విడత నిధులను ప్రధాని నరేంద్ర మోడీ బుధవారం ఝార్ఖండ్‌లోని కుంతీలో విడుదల చేశారు. ఈ పథకం ద్వారా సుమారు 8 కోట్ల మందికి పైగా రైతుల ఖాతాల్లో ఒక్కొక్కరికి రూ. 2 వేలు నగదు జమ అవుతుంది. అయితే, ఈ నిధుల విడుదలపై కాంగ్రెస్ అభ్యంతరం వ్యక్తం చేసింది. మధ్య ప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ (రెండో విడత), తెలంగాణ రాష్ట్రాల్లో శాసనసభ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో పీఎం కిసాన్ నిధుల విడుదల ఆలస్యం కావడంపై కాంగ్రెస్ నేత జైరామ్ రమేశ్ అనుమానాలు వ్యక్తం చేశారు. కేంద్రం ఉద్దేశపూర్వకంగానే నిధుల విడుదలలో జాప్యం చేసిందని రమేష్ ఆరోపించారు.*



3లో

## వారం రోజులు రాహుల్ మకాం

### తెలంగాణపై ప్రత్యేక ఫోకస్

- ప్రచారానికి రానున్న కాంగ్రెస్ పాలిత ముఖ్యమంత్రులు
- చివరి దశలో బిఆర్ఎస్‌ను ఉక్కిరిబిక్కిరి చేయాలని హైకమాండ్ ప్లాన్
- కర్ణాటక గెలుపుతో రెట్టించిన ఉత్సాహం

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

# పాజిటివ్ ప్రభంజనమే

## కెసిఆర్ హ్యాట్రిక్ కొడ్తరు-చరిత్ర సృష్టించుడు పక్కా

పదేళ్ల పరిపాలనలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు తెలంగాణ రాష్ట్ర రూపురేఖలను సమూలంగా మార్చి వేశారని రాష్ట్ర ఆర్థిక, వైద్య, ఆరోగ్య శాఖల మంత్రి తన్నీరు హరీష్‌రావు స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని ప్రాణాలకు ఎదురొడ్డి సాధించడం ద్వారా కేసీఆర్ చరిత్ర లిఖితులయ్యారని వ్యాఖ్యానించారు. అంతేకాకుండా ఉద్యమకారుడే ముఖ్యమంత్రి పదవిని అధిష్టించిన నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రం బహుముఖ రీతిలో అభివృాఎద్ధి చెందిందనడంలో సందేహం లేదని స్పష్టం చేశారు. బుధవారం నాడు ఇక్కడ ఆయన టియు డబ్ల్యూజె ఆధ్వర్యంలో జరిగిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో పాల్గొన్నారు. తెలంగాణ పదేళ్ల రాష్ట్ర ముఖచిత్రాన్ని ఆవిష్కరించారు.

6లో




- తెలంగాణలో బిఆర్ఎస్ గాలి
- విపక్షాలవి పసలేని నిందలు
- రాష్ట్రంలో కెసిఆర్‌కు సరితూగే నేత లేరు
- ఉద్యమకారుడే సీఎం కావడం మన అదృష్టం
- పదేళ్ల తెలంగాణకు దిక్సూచి కేసీఆర్
- అన్ని రంగాలలో బహుముఖ పురోగతిని సాధించాం
- ఎంతో చేసినం- ఇంకా చేస్త
- విశ్వనగరిగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దిన
- నీళ్లు, నిధులు, నియామకాలకు పెద్ద పీట
- కేసీఆర్ ఆధ్వర్యంలో పనిచేసే నిబద్ధత కల కార్యకర్తను
- మళ్లీ వైద్య, ఆరోగ్యశాఖ మంత్రిని కావాలని ఉంది
- ఆ శాఖలో పని చేస్తే ఎంతో ఆత్మ సంతృప్తి
- తెలంగాణ రాష్ట్ర ముఖచిత్రాన్ని ఆవిష్కరించిన మంత్రి
- మీట్ ది ప్రెస్‌లో హరీష్‌రావు




6లో

# కాంగ్రెస్ మాటలు నమ్మొద్దు

- అభివృద్ధి కొనసాగాలంటే బిఆర్ఎస్‌ను గెలిపించండి
- ఆత్మగౌరవాన్ని చాటండి
- వేములవాడను దత్తత తీసుకుంటా
- ఎన్నికల ప్రచారంలో మంత్రి కేటీఆర్

## అంతా ఇంతే!



ఎన్నికలప్పుడే నేను అందరికీ గుర్తొస్తున్నాను

## కాశ్మీర్‌లో ఘోర ప్రమాదం

### లోయలోకి దూసుకెళ్లిన బస్సు

- 36 మంది మృతి
- దోడా జిల్లాలో లోయలోకి దూసుకెళ్లిన బస్సు
- ప్రమాద తీవ్రతకు నుజ్జునుజ్జయిన వాహనం
- బాధితుల తరలింపునకు రంగంలోకి హెలికాప్టర్



6లో



5లో

## వరల్డ్‌కప్ ఫైనల్‌కు టీమిండియా

- సెమీస్‌లో కివీస్‌పై విజయం
- డారిల్ మిచెల్ సెంచరీ వ్యర్థం
- రాణించిన పేసర్ షమీ
- 50 ఓవర్లు ముగిసేసరికి భారత్ స్కోర్లు 397/4



## గందరగోళ పరిస్థితుల్లో తెలుగుదేశం,జనసేన పార్టీల అనకాపల్లి అసెంబ్లీ నియోజకవర్గ ఆత్మీయ సమావేశం

అనకాపల్లి, మేజర్ న్యూస్: అనకాపల్లి చంద్రశేఖర్ కళ్యాణ మంటపం లో బుధవారం నిర్వహించిన తెలుగుదేశం, జనసేన పార్టీల అనకాపల్లి అసెంబ్లీ నియోజకవర్గ ఆత్మీయ సమావేశంలో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు ప్రసంగిస్తూ తెలుగుదేశం, జనసేన పార్టీల ఉమ్మడి కార్యాచరణ గురించి వివరించారు. అనంతరం నర్సీపట్నం బయలు దేరారు. అ తరువాత సమావేశానికి అధ్యక్షత వహించిన మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ అనకాపల్లి నియోజకవర్గ ఇన్చార్జి పీలా గోవింద సత్యనారాయణ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నుంచి ఇద్దర్ని, అలాగే జనసేన పార్టీ నుంచి మరో ఇద్దరు వంతున మాట్లాడవలసి ఉంటుందన్నారు.అ విధం గానే జనసేన పార్టీ అధికార ప్రతినిధి పరుచూరి భాస్కరరావు మాట్లాడిన తర్వాత జనసేన పార్టీ తరఫున మాట్లాడేందుకు మంగా ఈశ్వర్ కు అవకాశమిచ్చారు. ఈశ్వర్ మాట్లాడుతుండగా టీం జనసేన నాయకులు దూలం గోపి అడ్డుతగిలారు. ఏమి తెలుసని మాట్లాడుతున్నవ్ అనడంతో ఈశ్వర్ కూడా ఎదురు తిరిగారు. దాంతో పరుచూరి వర్గీయులు, గోపి వర్గీయులు ల మధ్య వాదోపవాదాలు, తోపులాటలతో తీవ్ర ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ఒకానొక దశలో ఏమి జరుగుతుందో తెలియని గందరగోళ పరిస్థితులకు దారి తీస్తాయి. దీంతో జనసేన పార్టీ నుంచి తాడి రామకృష్ణ తదితరులు, తెలుగుదేశం పార్టీ నుంచి మళ్ళ సురేంద్ర, మాదంశెట్టి నీలబాబు తదితరులు కలుగ జేసుకుని ఇరువర్గాలకు సర్దిచెప్పడంతో పరిస్థితి సద్దుమణిగింది.

# పల్నాడుకు కృష్ణమ్మ జలసిరి

**● రూ. 340 కోట్లతో వరికపుడిశెల ఎత్తిపోతల పథకం పనులకు శంకుస్థాపనచేసిన సీఎం జగన్ ● పౌరుషాల పల్నాడు గడ్డను అభివృద్ధి గడ్డగా మారుస్తున్నాం ● కుప్పం ప్రజలకే నీళ్లు ఇవ్వని చంద్రబాబు ఇతర ప్రాంతాలకు మేలు చేస్తాడా?**

**● మీరే నా ధైర్యం... నమ్మకం... : సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి**



పల్నాటి సీమ రూపురేఖలను సమూలంగా మార్చే వరికేపూడిసెల ఎత్తిపోతల ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసినట్లు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మార్పు దిశగా అడుగులు వేస్తూ పల్నాడు జిల్లా మాచర్ల వద్ద రూ. 340 కోట్లతో వరికపుడిశెల ఎత్తిపోతల పథకం పనులకు శంకుస్థాపన చేశామ్మని సీఎం జ్న పేర్కొన్నారు. పౌరుషాల పల్నాడు గడ్డను అభివృఎద్ధి గడ్డగా మారుస్తున్నామ్మని సీఎం పేర్కొన్నారు. పల్నాడుకు కృఎష్ణమ్మ జలాలు అందించబోతున్నామని సంతోషం వ్యక్తం చేశారు. ఎలాంటి అనుమతులు లేకుండా గత పాలకులు ఈ ప్రాజెక్టు చేపట్టారని, ప్రస్తుతం అన్ని అనుమతులు వచ్చిన తర్వాతే ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశామ్మని తెలిపారు. ఏదైనా పని చేయాలంటే పాలకులకు చిత్తశుద్ధి ఉండాల్ని సీఎం పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టును దశలవారిగా మాచర్ల, వినుకొండ, ఎర్రగొండపాలెం వరకు తీసుకెళ్తామని తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా తాగు, సాగునీరు అందింబోతున్నామ్మారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలతో పాటు మహిళా సాధికారితకు కృఎషి చేశామని, రూ.2 లక్షల 40 వేల కోట్లు అక్క చెల్లెమ్మల ఖాతాల్లోకి వెళ్లాయని, డీబీటీ నాన్‌డీబీటీ ద్వారా రూ.4 లక్షల 10వేల కోట్లు అందించామని, కోవిడ్ సమయంలోనూ సంక్షేమ పథకాలు అందించామ్మని సీఎం వివరించారు .గతంలో మీరంతా గమనించే ఉంటారు. ఈ పథకానికి ఎన్నికలకు కేవలం నెల ముందు ఇదే ప్రాజెక్టుకు ఎటువంటి అనుమతులు లేకపోయినా కూడా ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ చేయకుండానే గత పాలకులు వచ్చి మనందరిని మోసం చేసేందుకు టెంకాయ కొట్టారు. మనందరిని నమ్మించేందుకు ప్రయత్నం చేశారు. నిసిగ్గుగా మోసం చేశారు. ఇదే ప్రాజెక్టుకు ఈ రోజు అటవీ శాఖ అనుమతులు అన్ని కూడా నవంబర్ 6వ తేదీన వచ్చాయి. అభయ అరణ్యం కావడంతో వారికి సంబంధించిన అనుమతులు ఇదే ఏడాది మే మాసంలో అనుమతులు వచ్చాయి. మీ బిడ్డ ప్రభుత్వం ఏర్పడిన తరువాతే భూ సేకరణజరిగింది. ఇవన్నీ కూడా లేకుండానే ఈ ప్రాజెక్టుకు సంబంధించి ఏ అనుమతులు లేకుండానే, భూ సేకరణ చేయకుండానే ఏ రకంగా ఆ పెద్దాయన అప్పట్లో చంద్రబాబు టెంకాయ కొట్టాడని గట్టిగా అడుగుతున్నాను. ఏదైనా పని చేయడానికి చిత్తశుద్ధి, నిజాయితీ ఉండాలి అని సీఎం జగన్ పేర్కొన్నారు.

**పౌరుషాల పల్నాడు గడ్డను అభివృఎద్ధి గడ్డగా మారుస్తున్నాం**

అక్కచెల్లెమ్మలను మోసం చేయాలని అడుగులు వేస్తే ఏం జరుగబోతుందని 2019లో ప్రజలే గట్టిగా సమాధానం చెప్పారని సీఎం గుర్తుచేశారు. ఈ లిఫ్ట్‌ను నాలుగు పంపులతో నాగార్జున సాగర్‌కు ఎగువ భాగంలో నిర్మించి మొదటి దశ కింద 1.57 టీఎంసీల నీటిని తరలించడం ద్వారా 25 వేల ఎకరాలకు సాగునీరు, 20 వేలమంది జనాభాకు తాగునీరు అందుతుందని తెలిపారు. దాదాపుగా రూ.340 కోట్లతో ఈప్రాంతానికి నీటిని తీసుకువచ్చే కార్యక్రమం జరుగుతోందని అన్నారు. ఈ ప్రాజెక్టు ఈ ప్రాంతానికి ఎంత అవసరమో పూర్తిగా తెలిసిన వ్యక్తుల్లో నేను ఒకడినని, ఈ ప్రాంతం ప్రజల గుండె చప్పుడు తెలిసిన వ్యక్తిగా చుట్టుపక్కల నియోజకవర్గాలకు కూడా దశల వారీగా నీటిని అందిస్తామని భరోసా ఇచ్చారు. రాబోయే రోజుల్లో దశల వారీగా ఈ ప్రాజెక్టును పూర్తి చేస్తామని హామి ఇచ్చారు. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే 1.20 లక్షల ఎకరాలకు సాగునీరు, లక్ష మందికి తాగునీరు అందుతుందని తెలిపారు. ఈ ప్రాజెక్టే కాకుండా ఈ పల్నాడును, ఈ పౌరుషాల గడ్డను అభివృఎద్ధి గడ్డగామార్చేందుకు ఏడు దశాబ్దాలుగా ఎవరూ కూడా సహసం చేయని విధంగా ఈ ప్రాంతాన్ని అభివృఎద్ధి చేస్తూ అడుగులు వేశామని పేర్కొన్నారు. పల్నాడును ప్రత్యేక జిల్లా చేయడమే కాకుండా ఈ ప్రాంతానికి ఇప్పటికే వేగంగా పనులు జరుగుతున్న మెడికల్ కాలేజీని తీసుకువచ్చింది కూడా మనందరి ప్రభుత్వమే అని చెప్పడానికి గర్వపడుతున్నానని అన్నారు. ఈ రోజు ఒక్క పల్నాడే కాదు. .రాష్ట్రంలోని మూడు ప్రాంతాలను ప్రజలను, ప్రధానంగా పేదవర్గాలను నా ఎస్సీలు, నా ఎస్టీలు, నా బీసీలు, నా మైనారిటీలు, నా నిరుపేద వర్గాలకు సామాజిక, ఆర్థిక, విద్య, మహిళా సాధికారత ఇవ్వడానికి ఈ 53 నెలల కాలంలో ప్రతి నిమిషం, ప్రతి రూపాయి ఖర్చు చేసిందని తెలిపారు.



**మోసాల చరిత్ర, వెన్నుపోట్ల చరిత్ర, అబద్ధాల చరిత్ర వారిది**

మన ప్రతిపక్ష నాయకుడికి రైతులను, అక్కచెల్లెమ్మలను, అవ్వతాతలను, పిల్లలకు మంచి చేస్తూ ఒక్క పథకం కూడా లేదని ఎద్దేవా చేశారు. గతంలో మనం చూసింది మోసాల చరిత్ర, వెన్నుపోట్ల చరిత్ర, అబద్ధాల చరిత్రను చూశామని, చంద్రబాబు 14 ఏళ్లు సీఎంగా ఉన్నా కూడా కనీసం ఒక మంచి స్కీమ్ తీసుకురాలేదని, ఒక్క మంచి కార్యక్రమం చేశానని ఈ పెద్దమనిషి ఓటు అడగడని దుయ్యబట్టారు. ఈ పెద్ద మనిషి ఎన్నికలు రాగానే అది చేస్తా, ఇది చేస్తా అంటూ మాయ మాటలు చెబుతాడని. ఈ రోజు మీ బిడ్డ మిమ్మల్ని అడుగుతున్నాడని, మీ ఇంట్లో మీకు మంచి జరిగితేనే నాకు తోడుగా ఉండండని అడిగారు. కానీ, చంద్రబాబు మంచి చేశానని చెప్పి ఓట్లు అడగడం లేదని, మళ్లీ మోసం చేసేందుకు, వెన్నుపోటు పొడిచేందుకు మీ కేజీ బంగారం కొనిస్తానని ఓట్లు అడుగుతున్నాడని ప్రజలు తేడా గమనించాలని కోరారు.

**కుప్పంకి నీరు ఇవ్వనివాడు మన మాచర్లకు, మన పల్నాడుకు నీరు ఇస్తామంటే నమ్మగలమా?**

చంద్రబాబు చివరికి తన సొంత నియోజకవర్గం కుప్పంలో 34 ఏళ్లు ఎమ్మెల్యేగా ఉన్నా కూడా ఆ నియోజకవర్గానికి నీరు ఇచ్చిన చరిత్ర చంద్ర బాబుకు లేదని గుర్తుచే శారు. కుప్పానికి నీరు ఇవ్వని ఈ చంద్రబాబు మన మాచర్లకు, మన పల్నాడుకు ఈ పెద్ద మనిషి నీరు ఇస్తామంటే నమ్మగలమా? అని ప్రశ్నించారు

కన్న తల్లికి అన్నం పెట్టని వాడు..పిన్నమ్మకు బంగారు గాజులు కొనిస్తా అని గతంలో ఒకడు అన్నాడట..ఈ పెద్దమనిషి చంద్రబాబు మాటలు కూడా అలాగే ఉన్నాయి. 14 ఏళ్లు సీఎంగా ఉన్న చంద్రబాబు సొంత నియోజకవర్గం కుప్పంలో రెవెన్యూ డివిజన్ కూడా ఏర్పాటు చేయలేకపోయాడు. ఇక మన పల్నాడుకు గానీ, మరో ప్రాంతానికి గానీ, మనసామాజిక వర్గాలకు మంచి చేస్తారని ఎవరైనా నమ్మితారా? కుప్పానికి నీళ్లు కావాలన్నా..కుప్పంకు రెవెన్యూ డివిజన్ కావాలన్నా కూడా చేసేది మీ బిడ్డే అని చెప్పడానికి గర్వపడుతున్నాను. పొదుపు సంఘాల రుణాలను మొదటి సంతకంతోనే మాఫీ చేస్తానని చెప్పిన మనిషి..చివరికి ఆ సంఘాలను సీ, డీ గ్రేడ్‌లుగా పరపతిని దిగజార్చారు. నా అక్కచెల్లెమ్మలను అప్పులపాలు చేశాడు. జగనన్న అమ్మ ఒడి, వైయస్ఆర్ ఆసరా, వైయస్ఆర్ చేయూత, సున్నా వడ్డీ, 31 లక్షల ఇళ్ల పట్టాలు, 22 లక్షల ఇళ్ల నిర్మాణాలు ఏనాడైనా చంద్రబాబు చేశాడా? ఆయన చేస్తామంటే నమ్మగలమా? ఈ పెద్ద మనిషి చూస్తే ఒక సామెత గుర్తుకు వస్తుంది. ఒకాయన ఎప్పుడూ మంచానికి పరిమితమై ఉంటాడట. లేస్తే మనిషికి కాదంటాడు..కానీ మంచం మీద నుంచి లేయలేడు.ఏ సామాజిక వర్గానికైనా భవిష్యత్ మారుతుందనే నమ్మకం ఉంటుందా? ఇలాంటి పెద్ద మనిషి రేపు పొద్దున మీ వద్దకు వచ్చి నేను మారానని అంటే నమ్మగలమా? చంద్రబాబు కూడా ఎప్పుడూ ఇలాగే చెబుతాడు. కానీ మంచి మాత్రం చేయడు. ఆయన 2000 సంవత్సరం గురించి చెప్పడు కానీ 50 ఏళ్ల విజన్ అంటాడు. 50 ఏళ్ల తరువాత ఎవడు ఉంటాడు.. ఎవడు పోతాడో ఎవరికి తెలియదు. ప్రజల చెవ్వుల్లో క్యాలీఫ్లవర్స్ పెట్టడానికి ప్రయత్నం చేస్తాడు. అని సీఎం దుయ్యబట్టారు

**నేను పొత్తులను నమ్ముకోలేదు, నా నమ్మకం, నా ధైర్యం మీరు**

ఎన్నికలు దగ్గరకు వస్తున్నాయని, చంద్రబాబుకితోడు మరో నలుగురిని కలువుకుంటాడు. ప్రతి ఇంటికి బెంజి కారు, కేజీబంగారం ఇస్తామంటున్నాడని, 11 హామీలు ఇస్తామని చెబుతున్నాడని, 2014లో కూడా ఇదే దత్తపుత్రుడు, చంద్రబాబుతో కలిసి పోటీ చేశాడని, కలిసే మేనిఫెస్టో విడుదల చేశారని, ఇదే దత్తపుత్రుడు ఆ మేనిఫెస్టోకు నేను పూచీ అని చెప్పాడని, వీరు సరిపోరని మోదీని కూడా కలువుకున్నాడని సీఎం గుర్తు చేశారు. ఈ రోజు వారి మాటలు చూస్తే వీరు నిజంగా మనుషులేనా? వీరికి సిగ్గుందా? అని మండిపడ్డారు. ఇంత దారుణంగా ప్రజలను మోసం చేస్తున్నా కూడా ఇటువంటి వారిని సమర్ధించేందుకు ఆయనకు ఒక వర్గం ఉందని, ఒక ఎల్లోమీడియా, ఒక దొంగల ముఠా తోడు ఉందని, బాబు నేరాలను కప్పిపెట్టేందుకు, విచారణ జరుగకుండా అడ్డుకునేందుకు, వ్యవస్థలనుమేనేజ్ చేసేందుకు అనేక మంది ఆయన మనుషులు ఉన్నారని, వీళ్లందరూ కూడా మనకళ్లేదుటే కనిపిస్తారని, వీరంతా కూడా ఎవరి కోసం రాజకీయాలు చేస్తారని ఆశ్చర్యమని పిస్తుందని అన్నారు. వీరు రాజకీయం చేసేంది కేవలం ప్రజలను దోచుకోవడం, దోచుకున్నది పంచుకోవడానికి, నిజంగా రాజకీయ వ్యవస్థమీదే నమ్మకం పోతుందని, వీరంతా దొంగల ముఠాగా మారాని, ఇలాంటి రాజకీయాలు చేయడం, ఇలాంటి పొత్తులు పెట్టుకోవడం మీ బిడ్డకు చేత కాదని మరోసారి స్పష్టం చేశారు. ఒక వైయస్ఆర్ కానీ, ఒక జగన్‌కు గానీ తెలిసింది, ప్రజలతో నడవడం, ప్రజల గుండె చప్పుడు వినడమని అన్నారు. తాను ప్రజల్లోకి వెళ్లినప్పుడు ఒక్కటే ఒక్కటి చెబుతానని, నేను విన్నాను..నేను ఉన్నానని మీ బిడ్డ చెబుతాడని ఉద్ఘాటించారు. అధికారంలోకి వచ్చిన తరువాత చెప్పిన మాటను, ఎన్నికల మేనిఫెస్టోను ఒక బైబిల్‌గాను, ఒక ఖురాన్‌గాను, ఒక భగవద్గీతగాను భావించి ప్రజల కోసం, అక్కచెల్లెమ్మల జీవితాల్లో మార్పులు తెచ్చేందుకు ప్రతిక్షణం తపిస్తూ మీ బిడ్డ అడుగులు వేశాని వివరించారు. మీ బిడ్డ ఈ పొత్తులను నమ్ముకోలేదని ఉద్ఘాటించారు. మీ బిడ్డకు పచ్చ మీడియా లేదని, దత్తపుత్రుడు తోడుగా లేదని, మీ బిడ్డ నమ్మింది పైన ఉన్న దేవుడు, కింద ఉన్న మిమ్మల్ని మాత్రమే నమ్ముకున్నాడని చెప్పారు. మీ బిడ్డకు దళారులు అవసరం లేదని, మీ బిడ్డ నమ్మేదల్లా చేసిన మంచినే అని, నా ధైర్యం ఇంటింటికీ చేసిన మంచి, అన్ని సామాజిక వర్గాలకు, అన్ని ప్రాంతాలకు చేసిన మంచే నా ధైర్యం అని స్పష్టం చేశారు.



## చంద్రబాబు బెయిల్ పిటిషన్‌పై విచారణ వాయిదా



వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి : స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై బుధవారం హైకోర్టులో వాదనలు కొనసాగాయి. సీఐడీ తరవున ఏఏజీ పొన్నవోలు సుధాకర్ రెడ్డి వాదనలు వినిపించారు. మరోవైపు చంద్రబాబు కంటి ఆపరేషన్, ఆరోగ్య పరిస్థితి వివరాలను ఆయన తరవు న్యాయవాదులు హైకోర్టుకు సమర్పించారు. వైద్యుల సూచనల మేరకు నివేదికను మెమో ద్వారా కోర్టుకు అందించారు. చంద్రబాబు కుడి కంటికి శస్త్రచికిత్స నిర్వహించాం. ఆయన కోలుకోవడానికి తప్పనిసరిగా మందులు వాడాలి. ఐదు వారాల పాటు ఐ చెకప్ కోసం షెడ్యూల్ ఇచ్చాం. కంటికి 5 వారాల పాటు ఇన్‌ట్రా ఆక్యులర్ ప్రెజర్ చెక్ చేసుకోవాల్సి ఉంటుంది. 5 వారాల పాటు కంట్లో చుక్కల మందులు వేసుకోవాలి. చంద్రబాబు గుండె సంబంధిత సమస్యతో బాధపడుతున్నారు. గుండె పరిమాణం పెరిగింది. గుండెకు రక్తం సరఫరా చేసే రక్తనాళాల్లో సమస్యలున్నాయి. మధుమేహం అదుపులో ఉంది. జాగ్రత్తలు పాటించాలి. ఆయనకు తగినంత విశ్రాంతి అవసరమని వైద్యులు సూచించిన నివేదికను కోర్టుకు అందించారు.

## పులివెందుల పులి వణుకుతోంది



అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : పుట్టిన ఊరు, గెలిచిన నియోజకవర్గం అయిన పులివెందుల వెళ్లాల్సి వచ్చినా ఏపీ సీఎం జగన్ రెడ్డి గజగజా వణుకుతున్నాడని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. పరదాలు, బారికేడ్లు, ముందస్తు అరెస్టులు, దుకాణాల మూసివేత, చెట్ల నరికివేత ఇన్ని చేసినా ఓట్లేసిన జనాన్ని చూడాలంటే జగన్ రెడ్డికి భయమని తెలిపారు. సొంత నియోజకవర్గ ప్రజల్ని ఎదుర్కోలేని పిరికి పంద జగన్ అని నారా లోకేష్ పేర్కొన్నారు. తన ఎన్నికల ప్రత్యర్థి, టీడీపీ ఇన్చార్జి బీటెక్ రవిని చూసినా భయపడుతున్నాడన్నారు. రాజకీయ కక్ష సాధింపునకు పోలీసుల్ని పార్టీ కార్యకర్తల్లా వాడుకుంటున్నాడని పేర్కొన్నారు. రవి అక్రమ అరెస్టిని తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. ఆయనకి ఏం జరిగినా జగన్, పోలీసులదే బాధ్యత అని నారా లోకేష్ పేర్కొన్నారు.

## టీడీపీ ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు అరెస్ట్



పాలకొల్లు, సూర్య బ్యూరో ప్రతినిధి : పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో టీడీపీ ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడును పోలీసులు బుధవారం అరెస్ట్ చేశారు. పాలకొల్లు చూడు పేరుతో నిరసన కార్యక్రమంలో భాగంగా పెంకిళ్లపాడు టిడ్కో గృఎహాల వద్ద వంటా వార్పు కార్యక్రమానికి ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. దీనికి పోటీగా వైసీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ గొడాల గోపి ఆధ్వర్యంలో అదే ప్రాంతంలో నిజం చెబుతాం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. అనుమతి లేదంటూ రెండు పార్టీల కార్యక్రమాలను పోలీసులు అడ్డుకున్నారు. అయినప్పటికీ నిరసన వ్యక్తం చేసేందుకు టీడీపీ శ్రేణులు, లబ్ధిదారులు ఎమ్మెల్యే నిమ్మల ఇంటి వద్దకు చేరుకున్నారు. మరోవైపు ఎమ్మెల్యేను పోలీసుల గృఎహనిర్బంధం చేశారు. దీంతో పోలీసులు, టీడీపీ కార్యకర్తల మధ్య తీవ్రస్థాయిలో తోపులాట జరిగింది. అయితే పోలీసుల కళ్లుగప్పి ఎమ్మెల్యే రామానాయుడు ఇంటి నుంచి బయటకు వచ్చారు. అనంతరం జాతీయ జెండాలతో పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్దకు ఆయనతో పాటు తెదేపా, జనసేన కార్యకర్తలు చేరుకున్నారు. వారిని పోలీసులు అడ్డుకున్నారు. పోలీసుల తీరుపై ఎమ్మెల్యే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మహనీయుడి విగ్రహనికి పూలమాల వేసి అంజలి ఘటిస్తుంటే అడ్డంకులేంటని మండిపడ్డారు. ఈ క్రమంలో జరిగిన పోలీసులు, టీడీపీ కార్యకర్తల మధ్య జరిగిన తోపులాటలో ఎమ్మెల్యే కిందపడిపోయారు. అనంతరం పోలీసులు ఆయన్ను అరెస్ట్ చేసి భీమవరం వైపునకు తీసుకెళ్లారు.

## ముఖ్యమంత్రికి ఓటమి ఫోబియా పట్టుకుంది



విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : టీడీపీ నేత బీటెక్ రవి అరెస్ట్‌పై కాంగ్రెస్ నేత తులసిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బీటెక్ రవి అరెస్ట్ పిరికిపంద చర్య అన్నారు. బుధవారం అయన మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రికి ఓటమి ఫోబియా పట్టుకుందన్నారు. దొంగలు పడ్డ ఆరు నెలలకు కుక్కలు మొరిగినట్లు ప్రభుత్వ వాలకం ఉన్నదని ఎద్దేవా చేశారు. జనవరి 25న కడప విమానాశ్రయం వద్ద చిన్న తోవులాట జరిగితే నవంబర్ 14న కడప యోగి వేమన విశ్వవిద్యాలయం వద్ద రాత్ర సినిమా ఫక్కీలో అరెస్ట్ చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఎన్నికల నాటికి రాజకీయ ప్రత్యర్థులు అందరినీ అరెస్ట్ చేసి జైళ్లలో పెట్టి మళ్ళీ అధికారంలోకి రావాలన్న దుర్బుద్ధి ముఖ్యమంత్రికి ఉన్నట్లుందని మండిపడ్డారు. ఇది సాధ్యం కాదని, మహామహా నియంతలే కాలగర్భంలో కలిసిపోయారని గుర్తుచేశారు. ఇప్పటికైనా సెల్ఫ్ గోల్ కొట్టుకోవడం మానుకొని ప్రజాస్వామ్య బద్ధంగా పరిపాలన చేయాలని కాంగ్రెస్ పార్టీ సూచిస్తోందని తులసిరెడ్డి పేర్కొన్నారు.

## గాజుల అలంకరణలో దుర్గమ్మ



విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : ఇంద్రకీలాద్రిపై వెలసిన కనకదుర్గమ్మ అమ్మవారు గాజుల అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఇంద్రకీలాద్రి అమ్మవారి ఆలయంలో ప్రతి ఏడాది కార్తీక మాసంలో గాజుల అలంకరణలో అమ్మవారి దర్శనమిస్తుంటారు. ప్రతీఏడు మాదిరిగానే ఈసారి కూడా గాజుల అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిస్తున్నారు. అమ్మవారి మూల విరాట్‌తో పాటు, ఆలయ ప్రాంగణమంతా గాజులతో ఆలయ అధికారులు అలంకరించారు. గాజుల అలంకరణలో ఉన్న దుర్గమ్మను దర్శించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివస్తున్నారు.

### కొల్లు రవీంద్ర ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణ వాయిదా

అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : మద్యం కేసులో మాజీ మంత్రి, టీడీపీ సీనియర్ నేత కొల్లు రవీంద్ర దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై రాష్ట్ర హైకోర్టులో విచారణ జరిగింది. విచారణను ఈ నెల 16కు వాయిదా వేసినట్లు ఉన్నత న్యాయస్థానం వెల్లడించింది. గత ప్రభుత్వ హయంలో మద్యం కంపెనీలకు అనుచిత లబ్ధి చేకూరేలా నిర్ణయం తీసుకున్నారన్న ఆరోపణలతో సీఐడీ అధికారులు కొల్లు రవీంద్రపై కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో ముందస్తు బెయిలు మంజూరు చేయాలని కోరుతూ కొల్లు రవీంద్ర బుధవారం హైకోర్టులో పిటిషన్ వేశారు. దురుద్దేశపూర్వకంగానే ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం తమపై తప్పుడు కేసులు పెడుతోందని కొల్లు రవీంద్రపేర్కొన్నారు.

## ఏపీకి మిధిలీ తుపాను గండం

**● ఐఎండీ హెచ్చరిక ● బంగాళాఖాతంలో అల్ప పీడనం ● నేడు వాయుగుండంగా మారవచ్చు ● తుపానుగా బలపడే అవకాశం ● ఇప్పటికే వర్షాలతో తమిళనాడు అతలాకుతలం**



న్యూఢిల్లీ : ఆంధ్ర ప్రదేశ్‌కు మిధిలీ తుపాను గండం పొంచి ఉంది. బంగాళాఖాతంలో వాయుగుండంగా బలపడుతున్న అల్ప పీడనం కారణంగా భారీ వర్షాలతో తమిళనాడు విలవిల్లాడుతోంది. ఆగ్నేయ బంగాళాఖాతం ఆనుకుని ఉన్న అండమాన్ నికోబార్ దీవులపై అల్ప పీడనం ఏర్పడింది. ఇది పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో తీవ్ర అల్ప పీడనంగా మారే అవకాశం ఉందని, పశ్చిమ వాయువ్య దిశగా పయనించే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) సూచించింది. గురువారానికి పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఇది పశ్చిమ-వాయువ్య దిశగా కదులుతూ వాయుగుండంగా మారే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. తుఫానుగా బలపడితే దీనికి మిధిలీ అని నామకరణం చేయనున్నారు. ఈ సారి తుపానుకు పేరును మాల్దీవులు సూచించింది. ఈ మిధిలీ తుఫాను వాయువ్య దిశగా పయనించి గురువారం పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఆంధ్ర ప్రదేశ్ తీరానికి ఆనుకుని తీవ్ర అల్ప పీడనంగా మారుతుందని ఐఎండీ బుధవారం తెలిపింది. ఈశాన్య దిశగా సాగి శుక్రవారం (17న) ఒడిశా తీరానికి ఆనుకుని వాయువ్య బంగాళాఖాతంలోకి తుపానుగా మారుతుందని ఐఎండీ హెచ్చరించింది. దీని ప్రభావంతో తీరం వెంబడి బలమైన గాలులు వీయనున్నాయి. ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్ప పీడనం కారణంగా తమిళనాడులో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి.

## ఆర్థికాభివృద్ధి, శ్రేయస్సు కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోండి

**విక్షిత్ భారత్ సంకల్ప యాత్రను ప్రారంభించిన గవర్నర్ అబ్దుల్ నజీర్**




పాడేరు/ అరకు, నవంబర్ 15, మేజర్ న్యూస్ : గిరిజనులు ఆర్థికాభివృఎద్ధి, శ్రేయస్సు కోసం కేంద్ర రాష్ట్రాలు అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ పిలుపునిచ్చారు. బుధవారం బిర్సా ముండా జయంతి సందర్భంగా జన్ జాతీయ గౌరవ్ దివస్, విక్షిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్నిగవర్నర్ అరకులో లాంచనంగా ప్రారంభించారు. ఇదే కార్యక్రమాన్ని జార్ఖండ్ రాష్ట్రంలోని కుంతిలో ప్రధానమంత్రి నరేంద్ర మోది ప్రారంభించగా, అరకు నుండి ఆహుతులు ప్రత్యక్ష ప్రసారంలో వీక్షించారు. అనంతరం గవర్నర్ మాట్లాడుతూ, భగవాన్ బిర్సా ముండా బ్రిటిష్ వలస వ్యవస్థ, దోపిడీ వ్యవస్థలకు వ్యతిరేకంగా పోరాడారని, విప్లవం కోసం పిలువునిస్తూ బ్రిటిష్ అణచివేతకు వ్యతిరేకంగా ఉద్యమానికి నాయకత్వం వహించారని తెలిపారు. జన్ జాతీయ గౌరవ్ దివస్ ను గిరిజన సమాజాల అద్భుత చరిత్ర, సాంస్కృఎతిక వారసత్వాన్ని గుర్తుచేసుకోవడానికి, పరిరక్షించడానికి, భారతీయ విలువలు, ఆతిథ్యం, జాతీయ అహంకారాన్ని పెంపొందించడానికి గిరిజనులు చేస్తున్న కృఎషిని గుర్తించడానికి జరువుకుంటున్నామని వివరించారు. ఈ సందర్భంగా బ్రిటిష్ పాలకులు గిరిజనుల భూముల దోపిడీకి వ్యతిరేకంగా స్వాతంత్ర్య పోరాటంలో త్యాగం చేసిన భగవాన్ బిర్సా ముండా ఇతర గిరిజన స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులు అర్పిచారు. ఈ రోజు జార్ఖండ్ వ్యవస్థాపక దినోత్సవాన్ని కూడా జరువుకుంటున్నదున జార్ఖండ్ ప్రజలకు హృఎదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసారు. బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా అలుపెరగని సాయుధ పోరాటాన్ని సాగించిన మన విప్లవ స్వాతంత్ర్య సమరయోధుడు మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజును కూడా ఈ సందర్భంగా స్మరించుకుందామని గవర్నర్ కోరారు. 1882 మద్రాసు అటవీ చట్టం అటవీ ఆవాసాలలో ఆదివాసీల స్వేచ్ఛా సంచారాన్ని పరిమితం చేసిందని, వారి జీవన విధానానికి ముప్పు కలిగించే 'పోడు' అని పిలువబడే వారి సాంప్రదాయ వ్యవసాయాన్ని ఆచరించకుండా వారిని నిరోధించిందని, ఆ చట్టానికి ప్రతిస్పందనగా బ్రిటిష్ వారిని అల్లూరి సీతారామరాజు వ్యతిరేకించారని వివరించారు.

రాష్ట్ర ప్రభుత్వం 1.54 లక్షల మంది అర్హులైన గిరిజన రైతులకు 3.23 లక్షల ఎకరాల అటవీ భూమిపై యాజమాన్య హక్కులు కల్పించడం, మారుమూల గిరిజన ప్రాంతాల్లో 1,087 కి.మీ మేర రోడ్ల నిర్మాణాన్ని పూర్తి చేయడం గొప్ప విషయాలని కొనియాడారు. గిరిజన పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడానికి కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ మంజూరు చేసిన 28 ఏకలవ్య పాఠశాలల్లో, 24 గిరిజన ప్రాంతాల్లోనే స్థాపించబడ్డాయన్నారు. ఈ సందర్భంగా మారుమూల పై.హెచ్.సి ధారకొండకు రెడ్ క్రాస్ ద్వారా అందజేసిన అంబులెన్స్ ను గవర్నర్ ప్రారంభించారు. ప్రసంగానికి ముందుగా ఆహుతులను తెలుగులో సంభోదించి అందర్నీ ఆకర్షించారు. మరో రెండు వాక్యాలు తెలుగులో మాటాడి ఆంగ్లంలో ప్రసంగాన్ని కొనసాగించారు.

సూర్య
హైదరాబాద్
గురువారం
16 నవంబర్ 2023



సంపాదకీయం
editpage@suryaa.com

ప్రజాస్వామ్యంలో నాలుగో స్థంభమైన మీడియా రంగానికి కష్టకాలంలో ఉంది. భారత దేశంలో ప్రతి సంవత్సరం నవంబరు 16 వ తేదిన జాతీయ పత్రికా దినోత్సవం జరుపుకుంటారు. 1956లో భారత తొలి ప్రెస్ కమిషన్ సిఫార్స్ మేరకు 1966 నవంబర్ 16 వ తేదిన ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాను ఏర్పాటు చేయడం జరిగింది. అప్పటి నుంచి ప్రతి సంవత్సరం నవంబర్ 16వ తేదిన జాతీయ పత్రికా దినోత్సవాన్ని జరుపు కోవడం జరుగుతుంది. భారత దేశంలోనే కాకుండా చాలా ప్రపంచ దేశాలలో ప్రెస్ కౌన్సిళ్ళు ఉన్నాయి. అయితే భారతదేశ కౌన్సిల్కు ఉన్న ప్రత్యేకత, గుర్తింపు ఏమం టే ప్రభుత్వ శాఖలపై కూడా తన అధికారాన్ని వినియోగించే అవకాశం లభిం చడమే. అనేక సంవత్సరాలుగా ప్రెస్ కౌన్సిల్ పత్రికా రంగానికి ఎదురయ్యే సవాళ్లు, సమస్యల గురించి ప్రతి నవంబరు 16న సెమినార్లు నిర్వహించడం జరుగుతుంది. ఇక అంతర్జాతీయ మానవ హక్కుల ప్రకటనలోని 19 ఆర్టికలు అనుగుణంగా పాలకులు పత్రికా స్వేచ్ఛను కాపాడాలని, వారికి పత్రికా స్వేచ్ఛ ప్రాధాన్యతను గుర్తు చేస్తూ ఐక్యరాజ్య సమితి అంతర్జాతీయ పత్రికా స్వేచ్ఛ దినంగా మే 3వ తేదీని ప్రకటించడం కూడా జరిగింది. మీడియాకు స్వేచ్ఛ ఎండ మావే అవుతున్నది. మే 3వ తేదీ "ప్రపంచ పత్రికా స్వేచ్ఛాదినం", నవంబరు 16న "భారత పత్రికా దినం". ఇలా ఎన్ని దినోత్స వాలు జరిపినా పరిస్థితులలో మార్పు రాక పోవడం విచారకరం. స్వాతంత్ర్యానికి ముందు కూడా మీడియాలో రెండు తరగతులు వుండేవి. ఒకటి స్వాతంత్ర్య లక్ష్యం కోసం ప్రధానంగా పని చేసినవి, రెండవ తరగతి బ్రిటీష్ సామ్రాజ్య వాదులతో ఘర్షణ

## మీడియా స్వేచ్ఛ తక్షణ అవసరం

పడకుండా స్వామికార్యం, స్వకార్యం నెరవేర్చు కొనేవి. తరువాత దేశ మీడియాలో ఆగీత చెరిగి పోయింది. ప్రజల కోసం, ప్రజల సమస్యల మీద కేంద్రీకరణ లేదు. ఎవరు అధికారంలో వుంటే వారికి అనుకూలంగా, పెట్టుబడిపై లాభా లను ఆర్జించే వ్యాపకంగా మారింది. అందుకోసం వార్తను, దృశ్యాన్ని వ్యాపార సరకులుగా మార్చి వేశారు. స్వాతంత్ర్యానికి ముందు బ్రిటీష్ వారిని వ్యతిరేకిస్తూ పత్రికలు పెట్టిన ఎందరో తమ ఆస్తులను ఫణంగా పెట్టారు. ప్రస్తుతం అధిక సంఖ్యాక పత్రికలు, చానళ్లు లాభాల కోసం నడుస్తున్నవే. మా పత్రిక ధర మీరు కొనే సమోసా కంటే తక్కువే అని గతంలో ఒక మీడియా సంస్థ ప్రచారం చేసుకుంది. ఇప్పటికీ పత్రికలు సమోసా కంటే తక్కువ ధరలకే లభిస్తున్నాయి. ఒక్క పత్రికలు తప్ప ప్రపంచంలో ఏ వస్తువూ తయారీ ధరకంటే తక్కువకు లభ్యం కావటం లేదు. దీని అర్థం వాటి నిర్వాహకులు తనకు తగిన ఆదాయం, లాభాలు లేకుండా నడుపు తున్నా రనా? టీవీ ఛానల్స్ కూడా అంతే, కొన్ని పార్టీలు, వాటి నేతలు, వ్యాపార సంస్థల వార్తలను ఇస్తే ఏదో మార్గంలో కాసులు కురుస్తాయి. కొన్నింటికి మాత్రమే ఎలాంటి ప్రతిఫలమూ వుండదు. అందుకే నేడు నూటికి తొంభై తొమ్మిది సంస్థలు మాకేమిటి అన్న ట్లుగా వ్యవహరిస్తున్నాయి. అలాంటి వాటికి భావ ప్రకటనా స్వేచ్ఛ వుంటేనే లేకపోతేనేం. నేడు మీడియా సంస్థలను డబ్బులు సంపాదించే పెట్టుబడి దారులు నడుపుతున్నారు తప్ప సంపాదకులకు ఎలాంటి స్వేచ్ఛ లేకుండా. పోతోంది. సంపాదన, అధికారం ధ్యేయాలైన మీడియా నిర్వాహకులు వార్తలను అమ్ము కోవటానికి ఏమాత్రం వెనకాడటం లేదు. ఈ కారణంగానే గతంలో, ప్రస్తుతం ఎవరు అధికారంలో వున్నా మీడియాను పూర్తిగా తమ చెప్పుచేతల్లోకి తీసుకొనేందుకు ప్రయత్నిచడం కొనసాగు తున్నది. లొంగని వాటి ఆర్థిక మూలాలను దెబ్బ తీసేందుకు, తద్వారా వాటి మూతకు ప్రయతాలు జరుగడం నిత్య కృత్యమే. మీడియా స్వేచ్ఛకు కలుగుతున్న హాని గురించి ఒక్క మాట కూడా రాయలేని నిస్సహాయ సంపాదకులను నేడు మనం చూస్తున్నాం. ఫోర్త్ ఎస్టేట్గా మన్ననలను పొందిన మీడియా రియలెస్టేట్ గా మారిపోయిందనే ఆరోపణలు నిత్యం వినాల్సి వస్తోంది. మీడియా యజమానులు, రాజకీయ నేతలకు మధ్య వున్న గీత దాదాపుగా చెరిగి పోయింది. ఒకరి ప్రయోజ నాలను ఇంకొకరు కాపాడు కుంటున్నారు. కొందరు రాజకీయ నేతలు స్వయంగా మీడియా సంస్థలను ఏర్పాటు చేసుకున్నారు. అధికారంలో వున్నపుడు దానిని అడ్డు పెట్టుకొని లాభాలు సంపాదిం చటం, ప్రతిపక్షంలో వున్నపుడు వాటినే పెట్టుబడిగా పెట్టి నిలుపుకోవటం గతంలో జరుగుతున్నదే. ఇప్పుడు రాజకీయ నేతలు, వారి కనుసన్నలలో మెలిగే మీడియా సంస్థలు ఎక్కడ అధికారం వుంటే ఆవైపే చేరటం రివాజుగా మారింది. దేశంలోని గుత్త పెట్టుబడిదారీ సంస్థలు మీడియా రంగంలో ప్రవేశించ టంతో పత్రికా స్వేచ్ఛ హరించుకు పోతున్నది. పాలక పక్షాలు స్వార్థమే పరమార్థంగా వ్యవహరిస్తున్నా యన్నది స్పష్టం. గతంలో కాంగ్రెస్ అత్యవసర పరిస్థితిని ప్రకటించి మీడియా వార్తలపై ప్రత్యక్ష సెన్సార్షిప్ విధించింది. ఇప్పుడు అదే కాంగ్రెస్ లేదా బిజెపి వాటితో జట్టుకట్టే పాలకవర్గ ప్రాంతీయ పార్టీలు మీడియా మీద పరోక్ష సెన్సార్ను అమలు జరుపు తున్నాయి. వారికి ఇష్టం లేని వార్త అసలు రాక పోవటం లేదా కనిపించీ కనిపించకుండా ఒక మూలన పడవేయటమో జరుగుతోంది. తమ విధానాలను ప్రశ్నించిన మీడియా సంస్థలకు ప్రకటనలు నిలిపి వేయటం, టీవీ ఛాన ల్స్ అయితే కేబుల్ నిర్వాహకులను బెదిరించి ఛానల్స్ ప్రసారాలను అడ్డు కోవటాన్ని చూస్తున్నాం. మన దేశంలో గత కొన్నేళ్లుగా కుహనా వార్తలు సామాజిక మాధ్యమాన్ని ముంచెత్తు తున్నాయి. నిజం మూడు అడుగులు వేసే లోగా అబద్ధం ముప్పై అడుగుల ముందు వుంటోంది. అవన్నీ ఒక పథకం ప్రకారమే వెలువడు తున్నాయి. ఏది నిజమో ఏది కాదో తెలుసు కోలేని గందరగోళంలో జనాన్ని పడ వేసేందుకు, నిజాన్ని కూడా ఒక పట్టాన నమ్మకుండా చేసేకుట్ర దీనిలో వుంది. రెండవ ప్రపంచ యుద్ధంలో హిట్లర్ ప్రభుత్వంలో మంత్రిగా వున్న గోబెల్స్ ఒక అబద్ధాన్ని వందసార్లు చెబితే నిజమై కూర్చుంటుంది అన్న సూత్రంతో పని చేశాడు. ఇప్పుడు మనిషి మనిషికీ ఇంటర్నెట్ అందుబాటు లోకి రావటంతో గోబెల్సు వికటాట్టహాసం చేస్తున్నారు. వెనుకా ముందూ చూడకుండా వాట్సప్, ఫేస్బుక్ వంటి సామాజిక మాధ్యమాల్లో వచ్చిన సమాచారాన్ని ప్రతి ఒక్కరూ ఇతరుల మీద ఎత్తిపోస్తున్నారు. అవాస్తవాలు, వక్రీకరణలు ప్రచారం చేస్తూ, నకిలీలను నిజమైనవిగా చిత్రించటం మనకు నిత్యం అనుభవైక వేద్యమే. ప్రధాన స్రవంతి మీడియా సంస్థలు కూడా ఇందుకు తమవంతు తోడ్పాడును అందిస్తున్నాయి. అందువలన నిజమైన వార్తలు, నిజమైన పత్రికా, మీడియా స్వేచ్ఛ అంటే జనం కూడా గందర గోళానికి గురి అవుతున్నారు. మన దేశంలో 1956లో ఏర్పాటు చేసిన తొలి ప్రెస్ కమిషన్ సిఫార్సుల మేరకు 1966 నవంబరు 16న ప్రెస్ కౌన్సిల్ ఏర్పడింది. ఆ రోజును జాతీయ పత్రికా దినంగా పాటిస్తూ 1997 నుంచి ప్రెస్ కౌన్సిల్ ప్రతి ఏటా కార్యక్రమాలు నిర్వహిస్తున్నది. స్వేచ్ఛాయుతమైన, జవాబుదారీ తనంతో కూడిన దిగా మీడియా వుండాలనే లక్ష్యాన్ని ప్రకటించారు. ఆచరణలో స్వేచ్ఛను హరించే వారిని, అడ్డగోలుగా వ్యవహరించే మీడియా సంస్థలనూ సరైన దారిలో పెట్టటం దాని లక్ష్యం. లక్ష్య సాధనకు ప్రెస్ కౌన్సిల్ పూర్తిగా అంకితం కావాలని ఆశిద్దాం.

# ఎన్నికలలో సామాజిక మాధ్యమాల పాత్ర అమోఘం!

డా.పోలం సైదులు ముదిరాజ్
9441930361

■ నైపుణ్యం ఉంటే రాత్రికిరాత్రే సెలబ్రిటీ అవతారం ■ సమాజంలో ఏం జరుగుతుందో క్షణాలలో జనం ముందుకు ■ అరచేతిలోనే అనుక్షణం ఎప్పటికప్పుడు సమాచారం ■ స్థానిక నేతల నుంచి ప్రధాని వరకు ప్రచార హెూరు ■ జనసామాన్యులకు సైతం చేరుతున్న ప్రచారం

ప్రస్తుత సమాజంలో చరవాణి (మొబైల్ ఫోన్) నోడ్చి జీవితంలో ఒకభాగం అయిపోయింది.అది లేకపోతే జీవితమేలేనట్లుగా తయారై, అందులో యువత సామాజికమాధ్యమాలను వినియోగించడానికే అత్యధికసమయాన్ని కేటాయిస్తున్నారనడంలో ఎలాంటి సందేహం అక్కరలేదు.ఒకప్పుడు సమాజంలో తమకంటూ ఒక ప్రత్యేకతను సంతరించుకోవాలంటే ఎంతో శ్రమనోడ్చి ఎదురుచూడాల్సి వచ్చేది. కానీ సామాజిక మాధ్యమాల వినియోగం వాడుకలోకి వచ్చాక నైపుణ్యం ఉంటే రాత్రికిరాత్రే సెలబ్రిటీగా అవతారం ఎత్తుతుండడం చూస్తూనేఉన్నాం.దీనికిగల ప్రధాన కారణం వీక్షకుల సంఖ్య ఎక్కువ గా ఉండటం.అంటే ఏదైనా సమాచారాన్ని వ్యాప్తిచేయాలంటే సామాజికమాధ్యమాలు ఎలా ఉపయోగపడుతున్నాయో అవగతం అవుతుంది .ఎవరైనా,ఎప్పుడైనా,ఏవైనా సంఘటనల నేపథ్యంలో తమభావాలను స్వేచ్ఛగా ప్రకటించుకోవడానికి ఒక వేదికగా తయారైపోయింది.అంతెందుకు ఒకప్పుడు సమాజంలో ఏం జరుగుతుందో, జరగబోతుందో అనేవిషయాన్ని వివిధ న్యూస్ పేపర్స్,న్యూస్ చానల్స్ చూస్తేనే తెలిసేది.కానీ ప్రస్తుతం అరచేతిలోనే అనుక్షణం ఎప్పటికప్పుడు జరిగేవిషయాలను తెలుసుకోవడానికి దోదపడుతుంది.అంటే కారణం సోషల్ మీడియా అని చెప్పక తప్పదు.ప్రస్తుతం ఎన్నికల నేపథ్యంలో సోషల్ నెట్ వర్క్స్ ఎలాంటిపాత్ర పోషిస్తున్నాయో వేరే చెప్పనక్కరలేదు.ప్రత్యేకంగా ఎన్నికలవిషయంలో రాజకీయపార్టీలు ప్రచారంలోభాగంగా సామాజికమాధ్యమాలను ఉపయోగించుకోవడానికి ఒక ప్రత్యేకవిభాగాన్ని ఏర్పాటుచేసుకుంటున్నారనడంలో ఎలాంటి అతిశయోక్తిలేదు.ఎప్పటికప్పుడు సాంకేతిక రంగంలో వస్తున్న పలు విప్లవాత్మకమైన మార్పులను వివిధ రాజకీయపక్షాలు ,ప్రభుత్వాలు తమ మనుగడకై ఉపయోగించుకుంటూ సామాన్య మానవునికి అందుబాటులోకి వెళ్ళుతున్నాయి .

2014 పార్లమెంట్ ఎన్నికలలో మొదటిసారిగా నరేంద్ర మోడీ ట్విటర్ తో ప్రారంభించి,వాట్సాప్,పేసుబుక్,తమ పార్టీ సభ్యత్వాలకై ప్రత్యేక యాప్లను ఉపయోగించుకుంటూ,అప్పటికే 8 సంవత్సరాలకుపైగా ప్రభుత్వాన్నీ నడుపుతున్న యుపిఏపార్టీ అధికారంలో ఎన్నో కుంభకోణాలు జరిగాయని,అవినీతికి పాల్పడ్డారని,కుటుంబపాలనకు చరమగీతం పాడాలని మరొక ప్రక్క ఎన్డీయేకు అధికార పగ్గాలను చేపట్టడానికి సహకరిస్తే నల్లధనాన్ని వెలికితీస్తానని,అవినీతిరహిత పాలన అందిస్తానని,పలు అభివృద్ధికార్యక్రమాలు చేపడుతామని,తమ మ్యానిఫెస్టోను రూపొందించి,సామాజికమాధ్యమాల ప్రచారం కొనసాగించి అధికారం చేపట్టింది.నాటినుండి నేటివరకు ఆ ప్రభుత్వం ఎలాంటి కార్యకలాపాలను మొదలుపెట్టిన సామాజికమాధ్యమాల ద్వారా క్షేత్రస్థాయిలోకి సమాచారాన్ని చేర్చగలుగుతున్నారు. దానిని గ్రహించిన మిగతాపార్టీలు సైతం ప్రస్తుత కాలానికనుగుణంగా సాంకేతికపరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని సామాజికమాధ్యమాల వినియోగంలో పరిగెడుతున్నాయని చెప్పవచ్చు.

నేడు ఒక్కొక్కఇంట్లో రెండుకు పైగా స్మార్ట్ ఫోన్ల వాడకం కొనసాగుతున్నది.ధనిక,పేద,అక్షరాస్యుడు,నిరక్షరాస్యుడనే భేదాలు లేకుండా వ్యవసాయ కూలీలు,జంతువులకాపలాదారులు సైతం స్మార్ట్ ఫోన్లు కలిగిఉండి వివిధ సామాజికమాధ్యమాలలో అకౌంట్స్ తెరిచి ఉపయో గిస్తున్నారనడంలో ఎలాంటి అవాస్తవంలేదు.అలాగే నేడు ఉన్నత మైన విద్యనభ్యసించి వివిధరకాల ఉద్యోగాలు చేస్తున్నవారు ఎక్కువగా పట్టణాలు,నగరాలలో నివసించేవారు యాంత్రికపరమైన జీవనాన్ని గడుపుతున్నారు,ప్రభుత్వాల పనితీరును,రాజకీయపక్షాల వాగ్దానాలను సైతం గమనించలేని పరిస్థితిలలో వున్నారు.వీరందరు కూడా తీరికసమయాలలో సామాజికమాధ్యమాలను ఉపయోగించుకోవడం మూలంగా ప్రస్తుత రాజకీయపరిస్థితులను అంచనా వేయడానికి అవకాశం ఉంటుంది. కావున వీరందరి కోసం అతి సులభంగా వారి వారి సమాచారాన్ని చేరవేయడానికి యూట్యూబ్ ఫేస్బుక్ ట్విట్టర్ లాంటి ఎన్నో రకాల యాప్ లను ఉపయోగించుకొని తమ గెలుపుకోసం ప్రయత్నిస్తున్నారని చెప్పడంలో ఎలాంటి సందేహం అక్కరలేదు.

తెలంగాణరాష్ట్రంలో సైతం గతంలో కల్వకుంట్ల తారకరామారావు సైతం ట్విట్టర్ వేదికగా పలుసమస్యలకు స్పందిస్తూ,వెంటనే పరిష్కారంకై చర్యలు తీసుకోవడం జరిగింది.అలాగే ప్రతి నియోజకవర్గం నుండి ప్రతి ఎమ్మెల్యే,ప్రతిపక్షనాయకులు సైతం సామాజికమాధ్యమాలలో ఖాతాలు తెరిచి ఒక ప్రత్యేక బృందాన్నీ ఏర్పాటుచేసి,అనుక్షణం కార్యకర్తలకు అందుబాటులో వుంటూ తమ ప్రచార కార్యకలాపాలను గావిస్తున్నారు.



గతంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పథకాలను వివరించాలన్నా,తమ కార్యకలాపాలను కార్యకర్తలకు తెలియజేయాలనుకున్నా,ప్రజల మన్ననలు పొందటాన్ని ఏ పనినిచేసిన కేవలం ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాపైననే ఆధారపడే వారు.కానీ నేడు ఆ పరిస్థితులు మారి,ఏ విషయాన్నైనా క్షణాల్లో ప్రజలకు అందజేస్తున్నారంటే కారణం సామాజిక మాధ్యమాలే అని చెప్పక తప్పదు.ప్రతి విషయం,ప్రతి కార్యక్రమాన్ని అప్లోడ్ చేయడానికి, స్పందించదానికంటూ ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసుకునే స్థాయికి ఎదిగాయి.

సామాజికమాధ్యమాలలో ఎక్కువగా యూట్యూబ్, ట్విట్టర్,వాట్సాప్,ఫేసుబుక్,మెసెంజర్,ఇన్స్టా గ్రామ్లను ఎక్కువగా వాడుతూ ప్రతి సంఘటనను,ప్రతి విషయాన్నీ కార్యకర్తలకు చేరువచేస్తున్నారు. ఎంతగానంటే న్యూస్ ఛానల్స్ ,పేపర్లు సైతం వాటినిబట్టి వార్తలు వ్రాసుకునే స్థాయికి ఎదిగాయన్నా ఆశ్చర్యం అక్కరలేదు.ఈమధ్య ప్రజలుసైతం పలురకాల విషయాలను,సంఘటనలను, సమాచారాలను డ్రాఫ్ట్ ద్వారానో,ఫోటోల ద్వారానో, వీడియో రూపంలో గానీ అప్లోడ్ చేసి ప్రజలలో రోజురోజుకు ఆదరణను పెంచుకుంటున్నారు. అందుకే ఈ ధపాజరిగే శాసనసభ ఎన్నికలలో వివిధ రాజకీయపార్టీలు ఏయే నియోజకవర్గాలలో ఎవరెవరికి టికెట్స్ ఇచ్చారు, వివిధ పార్టీలయొక్క మ్యానిఫెస్టో ఏంటి ? ఎవరు గెలిస్తే ఏం చేయబోతున్నారు ? ఇతరులపై వారు చేసే కామెంట్స్ ఏంటి ? వివిధ రకాల సర్వేలు ఏం చెబుతున్నాయి ? అనే పలు విషయాలను సులభంగా తెలుసుకోవడానికి ఈ మాధ్యమాలు ఉపకరిస్తున్నాయనడంలో నిజంలేకపోలేదు.

ఏదఏమైనప్పటికి ప్రస్తుతరాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికలు ఎంతో ప్రత్యేకతను సంతరించుకున్నాయి.ఏ మీడియా ద్వారానైనాసరే వాస్తవపరిస్థితులను సమీక్షించి చైతన్యమవ్వడే కాకుండా సమాజాన్ని సైతం జాగృతం చేయాల్సిన అవసరం ప్రతిఒక్కరిపై ఉన్నది.ఏయే నియోజకవర్గాలలో ఎవరెవరు పోటీ చేస్తున్నారు ?అందులో సమర్ధుడైనవ్యక్తి ఎవరు?ఎవరు నిష్పక్షపాతంగా ప్రజాసేవ చేయగలరు ? ఎవరు రాష్ట్రాభివృద్ధి ధ్యేయంగా పనిచేయగలరు ?వాస్తవిక సమాచారాన్ని, వివరాలనువివరిస్తూ ప్రజలకు తెలియజేస్తూ,ఓటుహక్కు వినియోగం గురించి మరింత చైతన్యాన్ని కలిగించేవిధంగా ప్రతిఒక్కరూ భాగస్వామ్యం పంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.

వివిధ రాజకీయపార్టీలు ఓటర్లను ఆకర్షించి,అధికారం చేపట్టడానికి అమలుకు నోచుకోని ఉచిత హామీలను సైతం వెల్లడించి,ఓటర్లను ఒకింత తికమకపెట్టే ప్రయత్నం చేయడానికి పూనుకుంటారు.కావున ప్రతివిషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించి,సరైననిర్ణయాన్ని తీసుకుని,సమర్ధుడైన నాయకుని ఎన్నుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నది.అలాగే ఉచితంగానే ఏదిపడితే వాటిని అప్లోడ్ చేసి,అనుచితంగా వ్యవహరిస్తే ఇబ్బందులు పడకతప్పదు.అలాగే ఈ ఎన్నికల నేపథ్యంలో ఎలక్షన్ కమిషన్ నిఘాసైతం ఉంటుంది.కావున జాగ్రత్తవహిస్తూ మంచిసమాచారాన్ని చేరవేయడానికి సామాజికమాధ్యమాలను వినియోగించుకోవాలని ఆశిద్దాం.

# ఆర్థిక నేరగాళ్లపై ప్రభుత్వ ఉదాసీనత ఎందుకు?

డా. యం. సురేష్ బాబు,
9989988912

■ సహారా వాపసు పోర్టల్' ప్రారంభించినా రాని చెల్లింపులు ■ సత్వర చెల్లింపులు చేపట్టి మదుపరులను ఆదుకోవాలి ■ క్లెయిమ్ చేసుకోవడానికి డిపాజిటర్లు అష్టకష్టాలు ■ కోటాను కోట్లు వసూలు చేసి తేలుకుట్టిన దొంగల్లా నేరగాళ్లు ■ ప్రజల సొమ్మును అప్పనంగా కాజేసిన వైనాలు

దేశంలో సెబీ, ఆర్బీఐ నిబంధనలను పాటించని వివిధ సంస్థల అనుమతులను సమయానుసారంగా రద్దు చేస్తుంటారు. ఆర్థిక సంస్థలను పటిష్టపరిచేందుకు నిబంధనలను అమలుచేయని వాటికి మొదట నోటీసులు జారీ చేసి తర్వాత వివరణ తీసుకుని సంతృప్తి చెందని సందర్భాల్లో మాత్రమే ఆర్బీఐ తన కింద పనిచేసే సంస్థల రిజిస్ట్రేషన్లను రద్దు చేస్తుంది. గత నాలుగు సంవత్సరాలుగా నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలు వినియోగదారులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నా పట్టించుకోవడం లేదు.సహారా గ్రూప్కు చెందిన నాలుగు సహకార సంఘాల నిజమైన డిపాజిటర్ల న్యాయబద్ధమైన క్లెయిమ్ల సమర్పణ కోసం 'సహారా వాపసు పోర్టల్'ను కేంద్ర హెూం మరియు సహకార మంత్రి అమిత్ షా ప్రారంభించి ఐదు నెలలు కావస్తున్నా ఇంతవరకు డిపాజిటర్లకు ఒక్క రూపాయ రాలేదు. సహారా గ్రూప్ ఆఫ్ కోఆపరేటివ్ సొసైటీల డిపాజిటర్లు ు సహారా క్రెడిట్ కో ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్, సహారాయన్ యూనివర్సల్ మల్టీపర్పస్ సొసైటీ లిమిటెడ్, హుమారా ఇండియా క్రెడిట్ కో ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ మరియు స్టార్స్ మల్టీపర్పస్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ ద్వారా చట్టబద్ధమైన క్లెయిమ్ల సమర్పణ కోసం ఒక పోర్టల్ పెట్టి నాలుగు నెలలు అయింది, పోర్టల్ లో క్లెయిమ్ చేసుకోవడానికి డిపాజిటర్లు అష్టకష్టాలు పడుతున్నారు. బ్యాంక్ అకౌంట్ నెంబర్ ఆధార్ నంబర్ మొబైల్ నెంబర్ అన్నీ అనుసంధానం అయి ఉండాలి. డిపాజిట్ రిసిప్ట్స్, డిపాజిట్ అమౌంట్, తేదీ పొందుపరచాలి అందులో ఆధార్ పాన్ కార్డు డిపాజిట్ సర్టిఫికెట్ అప్లోడ్ చేయాలి చివరికి క్లెయిమ్ ఫార్మ్ సంతకం పెట్టి పంపాలి అప్పుడు అక్నాలెడ్జ్మెంట్ రిసిప్ట్ జెనరేట్ అవుతుంది. పది వేల లోపు డిపాజిటర్లకు చెల్లింపు చేస్తామని పోర్టల్ లో ఉంది. అంతకంటే ఎక్కువ డిపాజిట్ చేసిన వారికి ఎప్పుడు చెల్లిస్తారు ఎక్కడ పొందుపరచలేదు. చాలా సంవత్సరాలుగా సహారా సహకార సంఘాల్లో డబ్బు చిక్కుకుపోయిన వారు ప్రతి రోజూ నరకం చూస్తున్నారు. ఇప్పుడు సహారా అధినేత సుబ్రతా రాయ్ చనిపోవడంతో ఆందోళన చెందుతున్నారు. పెట్టుబడిదారుల డిపాజిట్లను తిరిగి ఇచ్చే తీర్మానాన్ని నెరవేర్చే దిశగా ప్రభుత్వం వైపు నుంచి చలనం లేదు. సహారా ఇండియా పలు కంపెనీల కింద కోటాను కోట్లు వసూలు చేసి దొంగకు తేలుకుట్టిన




చందంగా వ్యవహరిస్తున్నది. 2018 నుండి ఖాతాదారులకు చుక్కలు చూపిస్తున్నారు. సంవత్సరానికి ఒక సారి సుబ్రతో రాయ్ గారు ప్రజలకు పత్రికల ద్వారా సందేశం తప్ప డబ్బు ఎప్పుడు ఇస్తాడో తేల్చడు. ఎంబార్గో ఉంది, సెబీ ఉంది, రిజర్వ్ బ్యాంకు ఉంది అని కథలు చెబుతున్నారు. మీ డబ్బులు ఎక్కడికి పోవు, వారికి ఇంతటి విపత్కర పరిస్థితుల్లో కూడా వడ్డీ ఇస్తాము అంటున్నారే తప్ప ఎప్పుడు ఇస్తారు అని సమాధానం లేదు. సామాన్య ప్రజలు ఒకటి లేదా రెండు శాతం అధిక వడ్డీకి ఆశపడి సహారా లో పెట్టి నిరీక్షిస్తున్నారు. ఇప్పుడు భూమి మీద నూకలు చెల్లక ముందే తమ డబ్బు తమకు వస్తే చాలని అనుకుంటున్నారు. వీటిపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలకు ఉపక్రమిస్తే సహకార రంగం, ఆర్థిక రంగం పుంజుకునే అవకాశం ఉంది లేకపోతే ఆర్థిక రంగం కూలిపోయే ప్రమాదం దగ్గరలోనే ఉన్నది. దేశంలో సుమారు మూడు కోట్ల మంది పెట్టుబడిదారుల నుంచి సేకరించిన డబ్బులు ఐచ్ఛికంగా పూర్తిగా కన్వర్టిబుల్ బాండ్ల (%ాఖీజఐ% లు) ద్వారా తిరిగి చెల్లించాలని 2011 లో సహారా ఇండియా రియల్ ఎస్టేట్ కార్పొరేషన్ లిమిటెడ్ మరియు సహారా హౌసింగ్ ఇన్వెస్ట్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ను సెబీ ఆదేశించింది. సుదీర్ఘ అప్పీళ్లు మరియు క్రాస్ అప్పీళ్ల ప్రక్రియ తరువాత, ఆగస్టు 31, 2012 న సుప్రీంకోర్టు సెబీ ఆదేశాలను సమర్థించింది, పెట్టుబడిదారుల నుంచి సేకరించిన డబ్బులు 15 శాతం వడ్డీతో తిరిగి చెల్లించాలని రెండు సంస్థలను కోరింది. పెట్టుబడిదారులకు మరింత వాపసు ఇవ్వడానికి సహారా చివరికి, 24,000 కోట్లను సెబీకి జమ చేయమని కోరింది , సహారా పెట్టుబడిదారుల అందరికీ తమ పెట్టుబడి మొత్తాన్ని పూర్తి వడ్డీతో పొందుతామని, ఒక రోజు ఆలస్యం అయినప్పటికీ అదనపు వడ్డీ చెల్లించబడుతుందని సుబ్రతో రాయ్ హామీ ఇచ్చి నాలుగు సంవత్సరాలు గడుస్తున్నా ఇంతవరకు చలనం లేదు. సహారా మదుపుదారులు చాలా మంది డెబ్బై సంవత్సరాలు పై బడిన వారు ఎక్కువగా ఉన్నారు. రిటైర్ అయిన తరువాత వచ్చిన సొమ్మును బ్యాంకు లో, పోస్టల్ లో తక్కువ వడ్డీ ఉండడంతో సహారా లో ఇన్వెస్ట్ చేశారు. చాలా చోట్ల సహారా ఆఫీసులు తెరుచుకోవడం లేదు. కొంత మంది ఖాతాదారులు మృత్యువాత పడిన ఏమాత్రం కనికరం లేకుండా వ్యవహరిస్తున్నది. మెచ్యూరిటీ అయ్యి ఏండ్లు గడుస్తున్నా సరైన సమాధానం లేక మదుపరులు భయాందోళనకు గురవుతున్నారు. కావున సత్వరమే ప్రభుత్వం జోక్యం చేసుకొని ఖాతాదారులను ఇబ్బంది పాలు చేసిన సహారా యజమాన్యం పై మరియు స్థానిక కార్యాలయ సిబ్బందిని క్రిమినల్ కేసులు బనాయించి చర్యలకు ఉపక్రమించామని సహారా బాధితులు కోరుతున్నారు. సామాన్య మధ్య తరగతి ప్రజల సొమ్మును అప్పనంగా కాజేసిన మ్యూచువల్ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ, చిట్ ఫండ్ కంపెనీలు, ప్రైవేటు బ్యాంకులు, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ సంస్థల పై ప్రభుత్వాలు ఉదాసీనత ప్రకటిస్తే రాబోయే రోజులల్లో ఆర్థిక సంక్షోభం తప్పదు. ఇలాంటి ఆర్థిక నేరగాళ్లపై ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టకపోతే ప్రజలు తిరగబడతారు. ఆర్థిక నేరాలకు పాల్పడిన వారి ఆస్తులను అటాచ్ చేసి డిపాజిటర్లకు ఉపశమనం కలిగించి యావజ్జీవ కారాగార శిక్ష వేస్తే భవిష్యత్తులో ఎవరూ ఇలాంటి నేరాలకు సాహసించరు. ప్రజలు అధిక వడ్డీకి ఆశపడి తమ అవసరాలు తీరక ఆరోగ్య సమస్యలతో ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారు. మరికొందరు ఎంత రాసి పెట్టి ఉంటే అంత అవుతుంది అనే వేదాంత ధోరణిలో ఉన్నారు.

# మూఢ నమ్మకాలను నిర్మూలించాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే !

ఏదేశమైనా అభివృద్ధి చెందాలంటే అక్కడ మూఢ నమ్మకాలు ఎంత తక్కువగా ఉంటె అదేశం అంతగా అభివృద్ధి చెందుతుంది. మనదేశందలోని రాజ్యాంగములో 1976 లో అప్పటి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ 42 వ రాజ్యాంగసవరణ ద్వారా ఏదేశంలోను లేని విధంగా అర్టికల్ 51%లో ప్రశ్నించేతత్వము, శాస్త్రీయ అలోచన, మానవ వాదాన్ని పెంచటం ప్రతిపౌరుని బాధ్యత అని చేర్చింది. ఎంపీలుగాని, ఎమ్మెల్యేలు గాని, ఐఏఎస్లు గాని, న్యాయమూర్తులు గాని రాజ్యాంగములోని సూత్రాలను అమలుపరుస్తామని ప్రమాణము చేసినవారే !మరి ఆచరణలో సూన్యం .శాస్త్రీయ అలోచన పెంచటం అంటే రుజువుతోకూడిన వాటిని మాత్రమే ప్రచారం చెయ్యాలి. నమ్మకాలు వ్యక్తిగతంగా మాత్రమే ఉంచుకొవాలి.అధికారకంగా , ప్రభుత్వపరంగా రుజువులేనివాటిని ప్రొత్సహించరాదు. పాటించరాదు. ఉదాహరణకి మంత్రులు గాని, అధికారులుగాని శాస్త్రీయవిద్య ను , శాస్త్రీయ వైద్యాన్ని మాత్రమే ప్రజలకు అందించాలి.మరి ఈరొజు విద్యార్థులకు ఎలాంటి విద్యను అందిస్తున్నారు?ఎలాంటి వైద్యాన్ని అందిస్తున్నారు? విద్యార్థులకు పుక్కిటి పురాణాలను ,మత'పరమైన వాటిని బోధిస్తున్నారు. వీటిని తొలగించి పాఠ్యాంశాలలో శాస్త్రీయ మయిన అంశాలను బోధించాలి.జబ్బుచేస్తే శాస్త్రీయమైన వైద్యం అందించాలి.కాని ఈమధ్యప్రధాని కరోనాసమయంలో గంటమొగిస్తే కరోనాపోతుంది , కొవ్వొత్తి వెలిగిస్తె కరోనా పోతుంది లాంటి ప్రయోగాలకు నాందిపలికారు .ఆమధ్య నెల్లూరు ఆనందయ్య వంటకం కూడా కరోనా మందు గా ప్రచారం పొందింది.అసమయంలో రాష్ట్రంలోని ఎంపీలు కొంత మంది ఆ వంటకాన్ని తమ ఓటర్లకు ప్యాకెట్లద్వారా పంపకం చేశారు .ప్రధానులు , గవర్నర్లు సయితం అధికారికంగా గుళ్లచుట్టూ తిరగ టం దొంగబాబాల ఆశ్రమాల చుట్టుతిరగటం ఈమద్య ఎక్కువైపో యింది.తమ సమస్యలు కొరకు వారు చేసే ఈపనులకు ఋజువులు ఉన్నాయా ! అలోచించాలి.ప్రభుత్వపరంగా అధికారి కంగా ఇలాంటి దిక్కుమాలిన పనులు చెయ్యకూడదు. నూతన లను తీసుకొచ్చి , 150 కోట్లకు ప్రధాని అయిన మోడీ ఆదొంగ సన్యాసులకు సాష్టాంగపడి దేశప్రజలను అవమాన పరచాడు.మొన్న కెసిఆర్ ప్రజాదనంతో నాలుగురోజుల పాటు ఎదో యాగం చేశాడు . సిగ్గుపడాలి. మన ముఖ్య మంత్రి దొంగసన్యాసి స్వరూపానందకు మొక్కటం , ప్రభుత్వ భూములను ఆయనకు కేటాయించటం ఏమిటి దంతా!! వీరుచేసే పనులలో ఏమాత్రం శాస్త్రీయత లేదు.అనంతపురం ఎస్కేడి యూని వర్సిటీ వైస్ చాన్సలర్లు , గాంధీ ఆస్పత్రి డాక్టర్లు మృత్యుంజయ యాగాలు చేస్తున్నారు .బెనారస్ హిందూ యూనివర్శిటీ వారు బూత వైద్యాన్ని కోర్సులుగా పెట్టారు .కొన్ని యూనివర్శిటీలు అవు మూత్రం లో ఎంత శాతం బంగారం ఉందొ పరిశోధన చెయ్యమని అదేశాలు ఇచ్చాయి.ఇస్రో చైర్మన్ ప్రతి ప్రయోగం ముందు చెంగాలమ్మకు దణ్ణంపెట్టి ప్రయోగము విజయవంతం చెయ్యమని మొక్కుతాడు.ఇది అయన సొంతంకాదు .ఇష్టమొచ్చినట్లు మొక్కటానికి !అలాగె ప్రభుత్వం ప్రారంభోత్సవాలకు పూజారులు, ముహూర్తం , టెంకాయల ఇలాంటి పనికిమాలినవాటిని ఆపాలి. కార్యాలయాలకు వాస్తు బాగలేదని, మరమ్మత్తులపేరుతో కొట్లాదిరూపాయల దుర్విని యాగం ఆపాలి. వీటికి ఏటికి శాస్త్రనిరూపణ లేదు .కనుక ప్రభుత్వం రాజ్యంగములో వ్రాసుకున్నవిధంగా అర్టికల్ 51 ఏ(హెచ్) ని అమలుపరచేవిదంగా ముందుకుపోవాలి.

నార్నెవెంకటసుబ్బయ్య
9290617819

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.



# ఆదివాసీల కోసం పీవీటీజీ

**● ఝార్ఖండ్‌లో ప్రారంభించిన ప్రధాని మోడీ ● పీఎం కిసాన్ 15వ విడత నిధుల విడుదల ● 8 కోట్ల రైతుల ఖాతాల్లో రూ. 2 వేలు చొప్పున జమ**

రాంచీ : రైతులకు పెట్టుబడి సాయం కోసం కేంద్రం అందిస్తున్న ప్రధాన్ మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి 15వ విడత నిధులను ప్రధాని నరేంద్ర మోదీ బుధవారం ఝార్ఖండ్‌లోని కుంతిలో విడుదల చేశారు. ఈ పథకం ద్వారా సుమారు 8 కోట్ల మందికి పైగా రైతుల ఖాతాల్లో ఒక్కొక్కరికి రూ. 2 వేలు నగదు జమ అవుతుంది. అయితే, ఈ నిధుల విడుదలపై కాంగ్రెస్ అభ్యంతరం వ్యక్తం చేసింది. మధ్య ప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ (రెండో విడత), తెలంగాణ రాష్ట్రాల్లో శాసనసభ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో పీఎం కిసాన్ నిధుల విడుదల ఆలస్యం కావడంపై కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ అనుమానాలు వ్యక్తం చేశారు. కేంద్రం ఉద్దేశపూర్వకంగానే నిధుల విడుదలలో జాప్యం చేసిందని రమేష్ ఆరోపించారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం ఝార్ఖండ్‌లో పర్యటిస్తున్న ప్రధాని మోదీ రూ. 24 వేల కోట్లతో ఆదివాసీల సంక్షేమం కోసం ప్రధాన మంత్రి అత్యంత వెనుకబడిన ఆదివాసీ బృందాలకు చేయూత (పీవీటీజీ) పథకాన్ని ప్రారంభించారు. దీని ద్వారా దేశంలోని 18 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని అడవులు, పర్వతాల్లోని మారుమూల గ్రామాల్లో నివసిస్తున్న 28 లక్షల మంది ఆదివాసీల కోసం పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నారు. ఇందులో భాగంగా రోడ్లు, ఫోన్ కనెక్టివిటీ, పరిశుభ్రమైన తాగు నీరు, ఇళ్ల నిర్మాణం, పారిశుద్ధ్యం, విద్య, వైద్యం, పౌష్టికాహారం, స్థిరమైన జీవనోపాధి వారికి కల్పించనున్నట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపింది. మరో వైపు ఖనిజ వనరులను వెలికితీసే క్రమంలో నిర్వాసితులైన ఆదివాసీల కోసం ప్రత్యేక పథకాలు తీసుకురావాలని ప్రధాని మోడీని ఝార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరేన్ కోరారు. అంతకుముందు ఆదివాసీ నాయకుడు బిర్సా ముండా జయంతి సందర్భంగా ఝార్ఖండ్‌లో ఆయన జన్మస్థలమైన ఉలిహాటులో ప్రధాని మోడీ నివాళులు అర్పించారు. ఉలిహాటును సందర్శించిన తొలి ప్రధాని మోడీనే కావడం విశేషం. ఈ సందర్భంగా అక్కడి ప్రజలు ప్రధానికి సంప్రదాయ నృత్యాలతో స్వాగతం పలికారు.



# పాజిటివ్ ప్రభంజనమే

**● తెలంగాణలో బిఆర్ఎస్ గాలి ● కెసిఆర్ హ్యాట్రిక్ కొడ్తరు-చరిత్ర సృష్టించుడు పక్కా ● విపక్షాలవి పసలేని నిందలు ● రాష్ట్రంలో కెసిఆర్‌కు సరితూగే నేత లేరు ● ఉద్యమకారుడే సీఎం కావడం మన అదృష్టం ● పదేళ్ల తెలంగాణకు దిక్సూచి కేసీఆర్ ● అన్ని రంగాలలో బహుముఖ పురోగతిని సాధించిన ఎంతో చేసినం- ఇంకా చేస్త ● విశ్వనగరిగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దిన ● నీళ్లు, నిధులు, నియామకాలకు పెద్ద పేట ● కెసిఆర్ ఆధ్వర్యంలో పనిచేసే నిబద్ధత కల కార్యకర్తను వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే ● మీట్ ది ప్రెస్‌లో హరీష్ రావు ● తెలంగాణ రాష్ట్ర ముఖచిత్రాన్ని ఆవిష్కరించిన మంత్రి**




తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ ,నవంబర్ 15:
పదేళ్ల పరిపాలనలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు తెలంగాణ రాష్ట్ర రూపురేఖలను సమూలంగా మార్చి వేశారని రాష్ట్ర ఆర్థిక ,వైద్య ,ఆరోగ్య శాఖల మంత్రి తన్నీరు హరీష్ రావు స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని ప్రాణాలకు ఎదురొడ్డి సాధించడం ద్వారా కేసీఆర్ చరిత్ర లిఖితులయ్యారని వ్యాఖ్యానించారు. అంతేకాకుండా ఉద్యమకారుడే ముఖ్యమంత్రి పదవిని అధిష్టించిన నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రం బహుముఖ రీతిలో అభివృద్ధి చెందిందనడంలో సందేహం లేదని స్పష్టం చేశారు.
బుధవారం నాడు ఇక్కడ ఆయన టి. యు. డబ్ల్యు. జె ఆధ్వర్యంలో జరిగిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో పాల్గొన్నారు. తెలంగాణ పదేళ్ల రాష్ట్ర ముఖచిత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులు సంధించిన అనేక అంశాలపై ధీటుగా మంత్రి స్పందించారు. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో తమ పార్టీ పట్ల పాజిటివ్ ప్రభంజనం వీస్తున్నదని అన్నారు. విపక్షాలు ఎన్ని టక్కు టమార విద్యలను ప్రయోగించిన, విజ్ఞులైన తెలంగాణ రాష్ట్ర ప్రజల ముందు వారి ఆటలు సాగబోవు అని హెచ్చరించారు. కేసీఆర్ తెలంగాణ రాష్ట్రానికి మూడోసారి సీఎం కావడం ద్వారా దక్షిణాదిన ఈ ఘనత సాధించిన ముఖ్యమంత్రిగా చరిత్ర సృష్టిస్తారని జోస్యం చెప్పారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో రాష్ట్రంలో కరువు, కర్ఫ్యూలు లాంటివి లేవని,తెలంగాణలో సంపద పెరిగిందని హరీశ్ చెప్పారు.
విపక్షాలకు ఒక అజెండా లేదని, వారు బీఆర్ఎస్ నేతలను అసభ్య పదజాలంతో దూషిస్తున్నారని మండిపడ్డారు. అప్పుల విషయంలో కింద నుంచి ఐదో రాష్ట్రంగా తెలంగాణ వుందని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో మౌలిక వసతులు కల్పించి,రాష్ట్ర సంపదను ఇంకా పెంచుతామని, దానిని ప్రజలకు పంచుతామని మంత్రి హామీ ఇచ్చారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు గ్యారెంటీల అమలు విషయంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. అక్కడ 5 గంటల విద్యుత్ కూడా ఇవ్వడం లేదని, వచ్చే ఎన్నికల్లో ప్రాంతీయ పార్టీల హవా కొనసాగుతుందని మంత్రి పేర్కొన్నారు. కేసీఆర్ చేసిన అభివృద్ధితో ఆయనను గెలిపించబోతున్నారని, ఆయన నాయకత్వంలో హైదరాబాద్‌ను గ్లోబల్ సిటీగా మార్చామని హరీశ్ తెలిపారు. విపక్ష నేతలకు ప్రజలకు పోలింగ్ బూత్‌లలో బుద్ధి చెప్పాలని, కేసీఆర్‌ను ఓడించడానికి కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటయ్యాయని ఆయన పేర్కొన్నారు. బీఆర్ఎస్ మేనిఫెస్టోను కాంగ్రెస్ కాపీ కొట్టిందని, ఇచ్చిన హామీలను నెరవేర్చని చరిత్ర ఆ పార్టీదేనని హరీశ్ దుయ్యబట్టారు. కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వాసుపత్రుల్లో 30 శాతం ప్రసవాలు జరిగితే, ఇప్పుడు 76 శాతానికి చేరుకున్నాయని మంత్రి పేర్కొన్నారు. వెయ్యికి పైగా గురుకులాల్లో విద్య,కళ్యాణ లక్ష్మీ, కేసీఆర్ కిట్, కేసీఆర్ బీమా, రైతుబంధు అమలు చేస్తున్నామని హరీశ్‌రావు చెప్పారు. కేసీఆర్ దూరదృష్టి వల్లే తెలంగాణలో విద్యుత్ కోతను అధిగమించగలిగామని మంత్రి వెల్లడించారు. మేనిఫెస్టోలో ప్రకటించిన 90 శాతం హామీలు అమలు చేశామని,పెట్టని వాటిని కూడా అమలు చేశామని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పాలనలో ఆరు లక్షల ఐటీ ఉద్యోగాలు సృష్టించామని, 90 వేల ప్రభుత్వోద్యోగాలను భర్తీ చేశామని మంత్రి వెల్లడించారు.
రాష్టంలో సీఎం కేసీఆర్ ను మ్యాచ్ చేసే లీడర్ లేదు. దక్షిణ భారతదేశంలో హ్యాట్రిక్ సీఎం గా కేసీఆర్ రికార్డ్ కొట్టబోతున్నారు.
విద్య అంటే చాలా మంది స్కూళ్లు, విద్యా శాఖ బడ్జెట్ మాత్రమే చూస్తారు. కానీ.. వైద్య శాఖ ద్వారా మెడికల్ కాలేజీలు, ఫారెస్ట్ యూనివర్సిటీ, హార్టికల్ యూనివర్సిటీ, ఫిషరీస్ యూనివర్సిటీ వంటివి కూడా విద్య కు చేసే ఖర్చుగా చూడాలి. వైద్య రంగాన్ని బలోపేతం చేశాం. అన్ని స్థాయిల దవాఖానల్లో సదుపాయాలు కల్పించాము. జిల్లాకు ఒక మెడికల్ కాలేజ్ తెచ్చాం. ఫలితంగా ఒకప్పుడు నేను రాను బిడ్డో సర్కారు దవాఖానకు అనే స్థాయి నుండి పోదాం బిడ్డో సర్కారు దవాఖానకు అనే స్థాయికి తెచ్చాం. మళ్ళీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వైద్య, విద్య రంగాలను మరింత బలోపేతం చేయడంతో పాటు హైదరాబాద్ చుట్టుపక్కల ప్రాంతాల్లో వసతుల కల్పనపై దృష్టి పెట్టాలని భావిస్తున్నాం. తెలంగాణ ఉద్యమ నినాదంలో తెలంగాణ గడ్డ మీదికి నీళ్ళు మళ్లించాం. మన నిధులు మనం వాడుకుంటున్నాము కాబట్టే సంక్షేమం అమలు చేయగలుగుతున్నారు. మొదటి విడతలో 1.32 లక్షల ఉద్యోగాలు భర్తీ చేశాం. ఈసారి 80 వేల ఉద్యోగాల భర్తీ ప్రక్రియ మొదలు పెట్టాం. కరోనా రావడం, రాష్ట్రపతి ఉత్తర్వుల సవరణ కోసం ఏడాదిన్నర ఎదురు చూడాల్సి రావడంతో రెండో విడతలో కాస్త ఆలస్యం జరిగింది. ప్రైవేట్ పరంగా ఇండస్ట్రీలో 24 లక్షల ఉద్యోగాలు, 6 లక్షల ఉద్యోగాలు ఐటీ లో వచ్చాయి. ఐటీ ఉత్పత్తుల్లో, ఐటీ ఉద్యోగాల కల్పనలో తెలంగాణ మొదటి స్థానంలో ఉంది. ప్రభుత్వ విధానాల వల్లే ఇది సాధ్యమైంది. పదేళ్ల కేసిఆర్ పాలనలో కరువు లేదు, కర్ఫ్యూ లేదు. కులం, మతం, ప్రాంత వివక్ష తెలంగాణలో లేదు. వాటర్ ట్యాంకర్లు లేవు, జనరేటర్ల సప్పుల్లు లేవు. కాళేశ్వరం ప్రాజెక్టు అంటే మూడు బరాజులు మాత్రమే కాదు. పంప్ హౌస్ లో టన్నెల్ కాలువలు రిజర్వాయర్లు.ఇలా కాళేశ్వరం అంటే ఒక పెద్ద వ్యవస్థ. ఈ విషయం తెలియక ప్రతిపక్షాలు కోడిగుడ్డు మీద ఈకలు పీకినట్టు హంగామా చేస్తున్నారు. పాజిటివ్ ఓటింగ్ తో మళ్ళీ అధికారంలోకి వస్తాం.ప్రతిపక్షాలకు ఎజెండా లేదు. గతంలో తాగునీటిపై, విద్యుత్ పై చర్చ జరిగింది. ఇప్పుడు మేము వాటిని పరిష్కరించాం. కాబట్టే మమ్మల్ని వ్యక్తిగతంగా తిడుతున్నారు. బి.ఆర్ .ఎస్ నేతలను చెప్పుతో కొట్టాలి అని నిన్న ఒక నేత అన్నడు. మేమూ మాట్లాడగలం. బూటుతో కొట్టాలి అని నేను కూడా అనగలను. కానీ ప్రజలకు బూతులు మాట్లాడే నాయకులు కాదు. భవిష్యత్తు కోరే నాయకులు కావాలి. బూతులు మాట్లాడే నాయకులకు ప్రజలకు పోలింగ్ బూతుల్లోనే సమాధానం చెప్తారు.తెలంగాణకు కాంగ్రెస్, బిజెపి ఒక్కటి అయ్యాయి. దుబ్బాక, మునుగోడులో కాంగ్రెస్ పార్టీ సరెండర్ అయింది. ఇప్పుడు బిజెపి లొంగిపోయింది. 7 మండలాలు బిల్లు తెచ్చింది బిజెపి, మద్దతు ఇచ్చింది కాంగ్రెస్. సీలేరు పవర్ ప్రాజెక్ట్ బిల్లు తెచ్చింది బిజెపి.. మద్దతు ఇచ్చింది కాంగ్రెస్. నూకలు బుక్కుమని కేంద్ర మంత్రి అవమానిస్తే మేము ఢిల్లీకి వెళ్లి ధర్నా చేస్తే, కాంగ్రెస్ కనీసం ఖండించలేదు. ఊరికి ఇద్దరు పైరవికారులకు మేలు కలగాలంటే కాంగ్రెస్ కు ఓటేయండి.ఊరంతా మేలు కలగాలి అంటే కాంగ్రెస్ కు ఓటేయండి.మైనార్టీల ఓట్ల కోసమే బిఆర్ఎస్, బిజెపి ఒక్కటే అని కాంగ్రెస్ ప్రచారం చేస్తోంది. బిజెపి, బి .ఆర్.ఎస్ ఒక్కటే అయితే గవర్నర్ మాకు సహకరించే వారు. ఆర్టీసీ బిల్లు అంతా సిద్ధంగా ఉంది. గవర్నర్ ఆలస్యం చేయడం వల్ల ఆగిపోయింది. ఇప్పుడైనా ఇసి ఒప్పుకుంటే ప్రభుత్వంలో కలిపేస్తాం. లేదా మళ్ళీ ప్రభుత్వం ఏర్పడగానే విలీనం చేస్తాం. బోరు బావుల దగ్గర మీటర్లు పెట్టలేదని 35 వేల కోట్లు ఆపింది కేంద్రం.బిజెపి పై మేము పోరాటం చేస్తున్నాం, కేంద్రం మా మీద కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడుతున్నదిఅంటూ మంత్రి హరీష్ రావు దుయ్యబట్టారు.కాంగ్రెస్ మా మేనిఫెస్టో కాపీ కొట్టిందని, తమ పథకాలకు కొంత కలిపి ఎక్కువ ఇస్తామని చెప్పిందని ఆయన విమర్శించారు.కాంగ్రెస్ ది ఎగవేసే చరిత్ర అని ,తమది ఇచ్చిన హామీ నెరవేర్చిన ఘనత అని ఆయన వ్యాఖ్యానించారు.

# సంక్షేమ సారథి జగన్

**● నరసన్నపేట నుంచి రెండో దశ సామాజిక సాధికార యాత్రకు శ్రీకారం ● నియోజకవర్గ సంక్షేమానికే రూ.1400 కోట్లు ● అభివృద్ధి పనులకు మరో రూ.250 కోట్లు ● వైసీపీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణ దాస్**




పోలాకి, సూర్య బ్యూరో ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు జరిగిన అభివృద్ధిని వివరిస్తూ.. గతంలో ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగడుతూ వైసీపీ నిర్వహించిన సామాజిక సాధికార తొలి విడత బస్సు యాత్ర 35 నియోజక వర్గాల్లో దిగ్విజయంగా సాగిందని పార్టీ జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ అన్నారు. రెండో దశలో భాగంగా 39 నియోజకవర్గాల్లో జరగనున్న యాత్ర నరసన్నపేట నుంచి మొదలు కానుండటంతో మబుగాంలో ఆయన పార్టీ ముఖ్య నేతలతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సీఎం వైఎస్ జగన్ పాలనలో ప్రజలకు సంక్షేమాన్ని అందించడంలో దేశానికే రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందని, ఈ నాలుగున్నరేళ్లలో రూ. 2.35 (డీబీటీ) లక్షల కోట్లు సంక్షేమ పథకాల రూపంలో నేరుగా లబ్ధిదారులకు అందాయని వివరించారు. మొత్తంగా రూ.4.69 లక్షల కోట్లను వివిధ రూపాల్లో పేదల అభివృద్ధి, ఆర్థిక స్వావలంబన కోసం సీఎం జగన్ అందించారని, దేశంలో మరే రాష్ట్రంలోనూ ఇంతకు ముందు, ఇప్పుడూ ఇంత పకడ్బందీగా, ఇంత పెద్ద ఎత్తున సంక్షేమం ప్రజలకు అందలేదని పేర్కొన్నారు. నరసన్నపేట నియోజకవర్గంలో లక్షా41 వేల మందికి డిబిటి ద్వారా రూ.1144 కోట్లు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు అందాయని, నాన్ డిబిటి పద్ధతిలో లక్షా3వేల మందికి రూ.224 కోట్ల లబ్ధి చేకూరిందన్నారు. ఇవి కాకుండా వివిధ అభివృద్ధి పనులకు నియోజక వర్గంలో దాదాపు రూ.200 కోట్లకు పైగా పనులు చేపట్టినట్టు వివరించారు. అందులో వివిధ ప్రభుత్వ భవన నిర్మాణాలకే రూ.78 కోట్లు ఖర్చు చేసామని, ఆర్డబ్ల్యూఎస్ కోసం 956 పనులకు రూ.35 కోట్లు ఖర్చు చేశామన్నారు. సీసీ రోడ్లు నిర్మాణానికి రూ.25 కోట్లు వెచ్చించామని కృష్ణదాస్ వివరించారు. కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి సీఎం అయ్యాక జిల్లా రూపురేఖలే మారిపోయాయని ఉద్దానం కిడ్నీ రీసెర్చ్ సెంటర్, వంశధార ప్రాజెక్టు, మూలపేట పోర్టు, ఉద్దానం మంచినీటి పథకం ప్రాజెక్టు, తీరం వెంబడి ఫిషింగ్ జెట్టీలు వంటి నిర్మాణాలతో జిల్లా ప్రగతి పథంలో నడుస్తుందని చెప్పారు.

# కాంగ్రెస్ మాటలు నమ్మొద్దు

**● బిఆర్ఎస్‌ను గెలిపించండి ● ఆత్మగౌరవాన్ని చాటండి ● వేములవాడను దత్తత తీసుకుంటా ● ఎన్నికల ప్రచారంలో మంత్రి కేటీఆర్**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాదు, నవంబర్ 15: రాష్ట్రంలో మూడోసారి భారత రాష్ట్ర సమితి పార్టీని గెలిపించాల్సిన చారిత్రాత్మకమైన అవసరం ఎంతో ఉందని మంత్రి కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ మాటలు నమ్మవద్దని, దానిని నమ్మి ఓటేస్తే మోసపోతమని మంత్రి కేటీఆర్ అన్నారు. అభివృద్ధి కొనసాగాలంటే బి .ఆర్. ఎస్ ను గెలిపించాలని , ఆత్మగౌరవాన్ని చాటాలని పిలువునిచ్చారు.వేములవాడ నియోజకవర్గంలో బుధవారం జరిగిన ఎన్నికల ప్రచారంలో ఆయన విస్తృతంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రసంగిస్తూ బీఆర్ఎస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలని పిలువునిచ్చారు. బీఆర్ఎస్ అభ్యర్థి చల్మడ లక్ష్మీనర్సింహారావును గెలిపిస్తే నియోజకవర్గాన్ని దత్తత తీసుకుని సిరిసిల్లలా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. కొత్తగా మన్నెగూడ మండలం ఏర్పాటు చేస్తామని, నియోజకవర్గంలో ఒక జూనియర్ కాలేజీని స్థాపిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ముఖ్యంగా కలికోట సూరమ్మ చెరువును పూర్తిచేస్తామని తెలిపారు.కలికోట సూరమ్మ చెరువును పూర్తిచేయాలని వేములవాడ బీఆర్ఎస్ అభ్యర్థి చల్మడ లక్ష్మీనర్సింహారావు కోరారు. కరోనా రాకపోతే ఇప్పటికే కలికోట సూరమ్మ పూర్తయ్యేదని, 40 ఊర్లకు నీళ్లు వచ్చేవి. ఈసారి లక్ష్మీనర్సింహారావును మీరు గెలిపించండన్నారు.

# గాజాలో పిల్లలను చంపడం ఆపాలన్న ట్రూడో

ఒట్టావా/ జెరూసలెం : గాజాలో చిన్న పిల్లలు, మహిళలపై జరుగుతున్న హత్యాకాండ వెంటనే ఆపేయాలని కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో ఒక మీడియా సంస్థ ఇంటర్వ్యూలో సూచించారు. చిన్నారుల మరణాలు, మహిళల కన్నీళ్లను ప్రపంచం అంతా టీవీల్లో, సోషల్ మీడియాలో చూస్తోందని వ్యాఖ్యానించారు. వైద్యులు, బాధితులు మాట్లాడుతున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారుతున్న విషయాన్ని ట్రూడో గుర్తు చేశారు. తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలు, కన్న బిడ్డలను కోల్పోయిన తల్లిదండ్రులు, చావు సమీపంలోకి వెళ్లి బతికి బయటపడిన బాధితుల అనుభవాలు హృదయవిదారకంగా ఉన్నాయని చెప్పారు.

# ప్రియాంక, కేజ్రీవాల్‌కు ఈసీ నోటీసులు



న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్ర మోడీకి వ్యతిరేకంగా నిరాధార ఆరోపణలు, అసత్య వ్యాఖ్యలు చేశారంటూ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ ప్రియాంక గాంధీ వాద్రాకి ఎన్నికల సంఘం (ఈసీ) షోకాజ్ నోటీసులు జారీ చేసింది. సోషల్ మీడియా వేదికగా ఇదే తరహా వ్యాఖ్యలు చేశారంటూ ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు కూడా ఇదే తరహా నోటీసులు జారీ అయ్యాయి. మధ్య ప్రదేశ్‌లో ఇటీవల నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో ప్రియాంక గాంధీ ప్రధాని మోడీకి వ్యతిరేకంగా నిరాధార వ్యాఖ్యలు చేశారంటూ బీజేపీ చేసిన ఫిర్యాదుపై ఎన్నికల సంఘం ఈ విధంగా స్పందించింది. తన వ్యాఖ్యలపై గురువారం రాత్రి 8 గంటల్లోగా వివరణ ఇవ్వాలని ప్రియాంక గాంధీని ఈసీ కోరింది. కాగా, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణకు సంబంధించి ప్రియాంక గాంధీ అసత్య వ్యాఖ్యలు చేశారని బీజేపీ తన ఫిర్యాదులో పేర్కొంది. ఈ మేరకు ఈ నెల 10న ఫిర్యాదు చేసింది. మరోవైపు, ఎన్నికల కోడ్ ఉల్లంఘనపై గురువారంలోగా జవాబు ఇవ్వాలని అరవింద్ కేజ్రీవాల్‌కు జారీ చేసిన షోకాజ్ నోటీసుల్లో ఎన్నికల సంఘం పేర్కొంది. ప్రధాని మోడీకి వ్యతిరేకంగా ఆప్ తన సోషల్ మీడియా హ్యాండిల్స్‌లో ఏమాత్రం ఆమోదయోగ్యం కాని, అనైతిక వీడియో క్లిప్‌లు పోస్ట్ చేశారని బీజేపీ ఆరోపించిన విషయం విదితమే.

# కాశ్మీర్‌లో ఘోర ప్రమాదం



శ్రీనగర్ : జమ్మూ కాశ్మీర్‌లో బుధవారం ఘోర ప్రమాదం సంభవించింది. ప్రయాణికులతో వెళుతున్న బస్సు అదుపు తప్పి లోయలో పడిపోయింది. ఈ ప్రమాదంలో 36 మంది మృతి చెందగా, మరి ఆరుగురు వ్యక్తులు గాయపడ్డారు. దోడా జిల్లాలోని బటోటే- కిష్టావర్ జాతీయ రహదారిపై ఈ ప్రమాదం చోటు చేసుకున్నట్లు జమ్మూ డివిజనరల్ కమిషనర్ రమేశ్ కుమార్ తెలిపారు. రహదారి పక్కన 300 అడుగుల లోతైన లోయలో బస్సు పడిపోయినట్లు ఆయన చెప్పారు. ప్రమాదం గురించి సమాచారం అందిన వెంటనే పోలీసులు ఘటన స్థలికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారని తెలిపారు. గాయపడినవారిని కిష్టావర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు వెల్లడించారు. రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోందని, లోయలో నుంచి మృతదేహాలను బయటకు తీసేందుకు ప్రయత్నిస్తున్నారని కమిషనర్ తెలిపారు. క్షతగాత్రులను తరలించేందుకు హెలికాప్టర్ సేవలు కూడా ఏర్పాటు చేసినట్లు కేంద్ర మంత్రి జితేందర్ సింగ్ తెలిపారు.

# ఈ పొరపాట్లు ఏ ప్రభుత్వమూ చేయలేదు



మంగళగిరి, సూర్య బ్యూరో ప్రతినిధి : వైసీపీ ప్రభుత్వం చేసినన్ని పొరపాట్లు గతంలో ఏ ప్రభుత్వం చేయలేదని జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ విమర్శించారు. మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇండోసోల్ కంపెనీకి ఇచ్చిన ప్రోత్సాహకాలు మరే కంపెనీకి ఇవ్వలేదన్నారు. సామాన్యులు పరిశ్రమలు ఏర్పాటు చేస్తే ఇవే ప్రోత్సాహకాలు ఇస్తారా? అని ప్రశ్నించారు. రూ.43,143 కోట్లతో ఇండోసోల్ కంపెనీ ఏర్పాటవుతుందన్నారు. 3 విడతల్లో 11,500 మందికి ఉద్యోగాలు ఇస్తుందన్నారు. ఇప్పుడేమో ఉద్యోగాలు 11,500 నుంచి 6 వేలకు తగ్గించారు. ఆరు నెలల్లో 5వేల ఉద్యోగాలు ఎలా తగ్గిపోతాయి? ప్రత్యేక టారిఫ్ ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖకు ఎస్ఐపీబీ సూచించింది. 3 రిజర్వాయర్ల నుంచి 115 మిలియన్ లీటర్ల నీటి సరఫరా చేయాలని సూచించింది. ఇండోసోల్ కంపెనీకి ప్రభుత్వం 5,148 ఎకరాలు కేటాయించింది. రామాయపట్నం పోర్టు వద్ద పదేళ్లకు భూమి లీజుకు ఇచ్చారు. కొత్త విధానం వల్ల ఇండోసోల్ కంపెనీ యజమానిగా మారింది. కంపెనీకి మరో 3వేల ఎకరాలు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఒక్క ఇండోసోల్ కంపెనీకే 8,348 ఎకరాలు కట్టబెట్టారు. దీంతో ఈ కంపెనీ నెల్లూరు జిల్లాలోనే అతిపెద్ద భూ యజమానిగా మారింది. గతంలో రామాయపట్నం పోర్టుకు 4వేల ఎకరాలు, కృష్ణపట్నం పోర్టుకు 4,553 ఎకరాలకు పైగా భూమి కేటాయించారు. సీఎంకు సన్నిహితమైన రెండు మూడు కంపెనీల కోసమే పాలసీ తెచ్చారు. పాలసీ పేరుతో వైసీపీ వాళ్లు స్కాండల్స్ చేస్తున్నారని నాదెండ్ల మనోహర్ వివరించారు.

# గతంలో నియోజకవర్గం అభివృద్ధి గాలికి వదిలేశారు



విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : స్థానిక 47వ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలను బుధవారం మాజీ మంత్రి, పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు క్షేత్ర స్థాయిలో పర్యటించి ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. డివిజన్ లో జరగాల్సిన అభివృద్ధి పనుల గురించి అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ ఈ రోజు 47 వ డివిజన్ పరిధిలోని టైనర్ పేట తదితర ప్రాంతాలు పర్యటించడం జరిగిందన్నారు. కొండప్రాంతం అంతా పర్యటించమన్నారు. కొండ ప్రాంతంలో కొంత కరెంట్ స్తంభాల ఇబ్బంది చెప్పారని , వాటిని త్వరితగతిన అభివృద్ధి చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. మెట్లు డ్రెయిన్లు, అభివృద్ధి చేస్తామన్నారు. ర్యాంప్ లు వేస్తున్నాం. అన్ని అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. మా దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. నియోజకవర్గం అంతా అభివృద్ధి చేస్తున్నామన్నారు. గతంలో నియోజకవర్గ అభివృద్ధిని గాలికి వదిలేసిన వ్యక్తి జలీల్ ఖాన్ అని దుయ్యబట్టారు. మా హయాంలో అన్ని అభివృద్ధి పనులు పూర్తి చేస్తున్నాం అని అన్నారు. స్టేడియం నిర్మాణానికి కృషి చేస్తున్నామన్నారు. గ్రౌండ్ అభివృద్ధి చేశామని, యువకులు క్రికెట్ ఆడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి,స్థానిక కార్పొరేటర్ గోదావరి గంగా, కురకుల నాగ,దెరంగుల రమణ, జోషి, యరజర్ల మురళి, జోషి, కాళీ,అయిత కిషోర్, దుర్గాప్రసాద్, వెంకట్రావు, శిరం వెంకట్రావు, దుర్గ,విజయలక్ష్మి,ఇంద్ర, వెంకటేష్,జోజి, బోయళ్ళ రాజేష్, కార్యకర్తలు, అభిమానులు, సచివాలయం కన్వీనర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్ ముదిరాజ్‌లకు సముచిత స్థానాన్ని ఇస్తారు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ముదిరాజ్ లకు సముచిత స్థానాన్ని ఇచ్చి గౌరవిస్తారు,వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని 3వ సారి అధికారంలోకి తెచ్చే బాధ్యత ముదిరాజ్ లపై ఉందని.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు బారస నేత కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ స్పష్టం చేశారు. ఈ మేరకు బుధవారం హైదరాబాద్ లోని తెలంగాణ భవన్ లో శాసన మండలి డిప్యూటీ చైర్మన్, తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు డా. బండా ప్రకాష్ ముదిరాజ్ అధ్యక్షతన ముదిరాజ్ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మాట్లాడుతూ..ముదిరాజ్ లు రాష్ట్రంలో అత్యధిక శాతం ఉన్నజాతి అన్నారు .జాతి కోసం సామజిక సేవా కార్యక్రమాలు ఎన్నో చేపట్టామని ముదిరాజ్ కులానికి సామజిక న్యాయం జరగాలని తెలిపారు. వచ్చే ఎన్నికల తర్వాత ముదిరాజ్ కుటుంబాలకు మంచి రోజులు వస్తాయన్నారు. అందరికీ రాజకీయాల్లో సముచిత స్థానం ఇస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ మాట ఇచ్చారని ఆయన తెలిపారు. 1970 నుండి అనేక మంది పెద్దలు ఎన్నో చెప్పారు నేటికీ ముదిరాజ్ లకు రావాల్సిన పదవులు దక్కలేదు. తర్వాత ఎన్నికల తదనంతరం మంచి జరుగుతుం దన్నారు. బీసీ లకు ఎలాంటి ఇబ్బంది ముదిరాజ్ ల వల్ల కలగదు. 70 కుల వృత్తులకు, ఫిషర్ మాన్స్ వస్తున్నాయి.విద్యార్థులకు రిజర్వేషన్లపై మంచి జరుగుతందని అందరు కంకణ బద్దులై కలిసికట్టుగా,సీఎం కేసీఆర్ ను 3వ సారి ముఖ్యమంత్రిని చేయాలని ముదిరాజ్ వర్గాలకు పిలువునిచ్చారు.




## భారతీయ జనతా పార్టీ

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో అన్ని పార్టీలు వాయు వేగంతో దూసుకుపోతున్నాయి.ప్రత్యర్థి పార్టీపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేయడమే కాకుండా, ఎత్తుకు పై ఎత్తులు వేస్తూ ఎన్నికల ఫలితం తమకు అనుకూలం గా ఉండేలా చేసుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఒక వైపు ఎన్నికల ప్రచారం ముమ్మరం చేస్తూనే,మరో వైపు తమ పార్టీనే అధికారంలోకి వస్తుందని, తానే ముఖ్య మంత్రి అవుతాను అంటూ బహిరం గంగా ప్రకట నలు చేస్తున్నారు. బీఆర్ఎస్ కు ఈ విషయంలో ఇబ్బంది లేకపోయినా, బీజేపీ, కాంగ్రెస్ పార్టీల్లో సీఎం కుర్చీ విషయంలో తీవ్ర పోటీ నెలకొంది. ఇప్పటికే బీజేపీ బీసీ సీఎం నినాదం తీవ్రంగా వినిపిస్తోంది. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే, బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తికే ముఖ్యమంత్రిగా అవకాశం ఇస్తామని ప్రకటించింది. దీని ద్వారా తెలంగాణలో అత్యధికంగా ఉన్న బీసీ లు బీజేపీ కి అండగా నిలబడ తారు అని ఆ పార్టీ అంచనా వేస్తోంది. బిసీ సిఎం నినాదం ఎత్తు కోవటంతో పాటు ఓ వైపు లోక్ సభ ఎన్నికలలో మోదీని తిరిగి అధికారంలో కూర్చోపెట్టాలని బీజేపీ భావిస్తూ ఉండగా.. అసెంబ్లీ ఎన్నికల్లో కూడా సత్తా చాటాలని అనుకుంటూ ఉంది. ఒక్క శాతం ఓట్లు కూడా ఎన్నో సీట్ల ఫేట్ ను మారుస్తాయి కాబట్టి చివర వరకూ ఎవరిదన్న విజయం చెప్పలేని పరిస్థితి తెలంగాణలో ప్రస్తుతం నెలకొని ఉంది.

**తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో అన్ని పార్టీలు వాయు వేగంతో దూసుకుపోతున్నాయి.ప్రత్యర్థి పార్టీపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేయడమే కాకుండా, ఎత్తుకు పై ఎత్తులు వేస్తూ ఎన్నికల ఫలితం తమకు అనుకూలంగా ఉండేలా చేసుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఒక వైపు ఎన్నికల ప్రచారం ముమ్మరం చేస్తూనే ,మరో వైపు తమ పార్టీనే అధికారంలోకి వస్తుందని, తానే ముఖ్యమంత్రి అవుతాను అంటూ బహిరంగంగా ప్రకటనలు చేస్తున్నారు.బీఆర్ఎస్ కు ఈ విషయంలో ఇబ్బంది లేకపోయినా, బీజేపీ, కాంగ్రెస్ పార్టీల్లో సీఎం కుర్చీ విషయంలో తీవ్ర పోటీ నెలకొంది. ఈ రెండు పార్టీల్లోని సీనియర్ నేతలు సీఎం తానంటే తాను అంటూ పోటీ పడుతున్నారు.ఇప్పటికే బీజేపీ బీసీ సీఎం నినాదం తీవ్రంగా వినిపిస్తోంది. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే, బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తికే ముఖ్యమంత్రి గా అవకాశం ఇస్తామని ప్రకటించింది. దీని ద్వారా తెలంగాణలో అత్యధికంగా ఉన్న బీసీ లు బీజేపీ కి అండగా నిలబడతారు అని ఆ పార్టీ అంచనా వేస్తోంది.**

## కాంగ్రెస్

ఆలు లేదు సూలు లేదు అల్లుడి పేరు సోమలింగం అన్నట్లు తయారైంది తెలంగాణ కాంగ్రెస్ నేతల పరిస్థితి. కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి వస్తుందో లేదో తెలియదు కాని అప్పుడే సీఎం పదవిపై పోటీ పెరిగిపోతుంది. బలమైన సీఎం కేసీఆర్ను ఢీకొట్టి అధికారంలోకి రావాలని కాంగ్రెస్ పార్టీ తీవ్రం గా శ్రమిస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. అయితే ఇంకా ఎన్నికలే జరగలేదు.. ఫలితాలే రాలేదు.. అప్పుడే సీఎం నేనంటే నేన్నంటూ అరడజనుకు పైగా నేతలు పోటీ పడుతున్నారు. ముఖ్యంగా కొంతకాలం ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉంటున్న సీనియర్ నేత జానారెడ్డి అయితే ఓ అడుగు ముందు కేసి సీఎం పదవి తననే వెతుక్కుంటూ వస్తుందని ప్రగాల్భాలు పలుకుతున్నారు.

### ముందు వరుసలో టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి

సీఎం పదవి ఆశిస్తున్న వారిలో టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ముందు వరుసలో నిలుస్తారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే తనకే ముఖ్యమంత్రి ఛాన్స్ వస్తుందని గట్టిగా విశ్వసిస్తున్నారు. తాను అధ్యక్షుడిని అయ్యాకే పార్టీకి తెలంగాణలో ఊపు వచ్చిందనే అభిప్రాయంలో ఉన్నారు. పార్టీ పటిష్టతకు తాను చేసిన కృాఎషిని అధిష్టానం కచ్చితంగా గుర్తిస్తుందని భావిస్తున్నారు. అలాగే రెడ్డి సామాజిక వర్గం కూడా తనకు కలిసివస్తుందని.. రాహుల్ గాంధీ, ఆశీస్సులు తనకు అనుకూలంగా ఉన్నాయనే ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

### సిఎం రేసులో ప్రముఖంగా బండి సంజయ్ పేరు

ఎన్ని విమర్శలున్నా, ఎన్ని వివాదాలొచ్చినా.. బండి సంజయ్ అధ్యాయం తెలంగాణ బీజేపీలో ఎప్పటికి మరిచిపోలేనిది. నిస్తేజంగా ఉన్న పార్టీకి ఒక ఊపును తీసుకొచ్చిన నాయకుడు బండి సంజయే. అది పాదయాత్ర అయినా, లేక పాత బస్తీ అయినా.. అధికార పార్టీ తో సై అంటే సై అన్నట్టుగా సాగింది బండి ప్రయాణం. బండి సంజయ్కి ఆది నుంచి రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ నుంచి మద్దతు ఉంది. ఆర్ఎస్ఎస్ సపోర్ట్ కారణంగా.. బండి సంజయ్ని పదవులు వరించాయి. ఒకానొక దశలో కరీంనగర్ నుంచి ఎమ్మెల్యేగా ఓడిపోయిన సంజయ్.. కట్టెలమ్మిన చోటే.. పూలమ్మాలన్నట్టుగా లోక్ సభ ఎన్నికల్లో గెలిచి ఎంపీగా నిలిచారు.బక్కపలచని ఆహార్యం, పూర్తి మాస్ తరహాలో డైలాగ్ లు కమలనాథుల్లో ఓ కొత్త జోష్ నింపేందుకు ఆరంభంలో బండి సంజయ్ బాగా ప్రయత్నించారు. ఒకానొక దశలో కెసిఆర్ ను ఢీ కొట్టే నాయకుల్లో బండి సంజయ్ పేరు బలంగా నిలిచింది. ఈ క్రమంలోనే బిసి నినాదంతో బండి సంజయ్ పేరు సిఎం రేసులో ప్రముఖంగా వినిపిస్తోంది.

### నాక్కూడా అవకాశం రావొచ్చు: జానారెడ్డి



తాను పదవుల రేసులో లేను.. కానీ పదవులే రేసులో ఉండి తనను అందుకుంటాయని మాజీ మంత్రి జానారెడ్డి తెలిపారు. పీవీ నరసింహారావు ప్రధానమంత్రి ఎలా అయ్యారో అలాగే తాను కూడా ముఖ్యమంత్రి అవచ్చొన్నారు. తెలంగాణ ప్రజల హృావిదయాల్లో తాను సీఎం కావాలని ఉందని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. నాకు నేనుగా ఏ పదవీ కోరుకోవట్లేదని.. ముఖ్యమంత్రి అయ్యే అవకాశం హఠాత్తుగా రావొచ్చేమో.. ఏ పదవి వచ్చినా స్వీకరిస్తానన్నారు. తన రాజకీయ జీవితంలో ఏ సీఎం చేయనన్ని శాఖలు తాను నిర్వర్తించానని పేర్కొన్నారు. 21 ఏళ్లకే రాజకీయాల్లోకి వచ్చానని, 36 ఏళ్లకే మంత్రిని అయ్యానని.. తనకు 55 ఏళ్ల రాజకీయ అనుభవం ఉందన్నారు.

### సోనియా అండ ఉందన్న ఉత్తమ్ కుమార్ రెడ్డి..



పీసీసీ మాజీ అధ్యక్షుడు, ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా సీఎం పదవిపై ఆశలు పెట్టుకున్నారు. ఎంతో కాలం నుంచి పార్టీలోనే కొనసాగడం, సోనియా గాంధీ అండ తనకు ఉందనే భరోసాతో ఉన్నారు. ఇటీవల కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీలో తనకు సభ్యత్వం కల్పించడం వంటివి చూస్తుంటే అధిష్టానానికి తనపై కచ్చితంగా నమ్మకముందంటున్నారు.

### సీఎం పీఠంపై ఈటల గురి



మాజీ మంత్రి ఈటల రాజేందర్ సైతం ప్రజలు కోరుకుంటే తాను తప్పకుండా సీఎం అవుతాను అంటూ ఆయన మనసులోని మాటను బయట పెట్టారు. అంతే కాదు దీనిపై తన సన్నిహితుల ద్వారా తెలంగాణ ప్రజలు ఈటల సీఎం కావాలని కోరుకుంటున్నారని పెద్ద ఎత్తున ప్రచారం కూడా చేయిస్తున్నట్టు బిజెపి వర్గాల్లోనే టాక్ వినిపిస్తోంది. బీజేపీ ఈటల రాజేందర్ కు చేరికల కమిటీ కన్వీనర్ గా బాధ్యతలు అప్పగించి బీఆర్ఎస్ పార్టీ నుండి కీలక నేతలను బిజెపిలోకి తీసుకురావడానికి ఆపరేషన్ మొదలుపెట్టిన క్రమంలో ఈటల రాజేందర్ తో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా చర్చలు జరిపారు. ఈటల రాజేందర్ తో అమిత్ షా భేటీ నేపథ్యంలోనే బీజేపీ సీఎం అభ్యర్థి ఆయనే అంటూ చర్చ జరిగింది. ఇక మీడియా కూడా బీజేపీ సీఎం అభ్యర్థి ఈటల రాజేందర్ అంటూ ఊహాజనిత కథనాలను ప్రసారం చేసింది. ఇక ఈ క్రమంలోనే ఈటల రాజేందర్ కూడా గట్టిగానే సీఎం స్థానంపై ఆశ పెట్టుకున్నారు.

### డాక్టర్ కే లక్ష్మణ్



భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు, బిజెపి ఓబీసీ సెల్ జాతీయ కన్వీనర్ రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే లక్ష్మణ్ బీసీ ముఖ్యమంత్రి రేసులో ఉన్నారు. కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా సూర్యాపేట వేదికగా తెలంగాణలో అధికారం లోకి వస్తే తాము బీసీలు ముఖ్యమంత్రి చేస్తామన్న నేపథ్యంలో డాక్టర్ లక్ష్మణ్ పేరు తెరపైకి వచ్చే అవకాశం ఉంది. డాక్టర్ కే. లక్ష్మణ్ ఉన్నత విద్యనభ్యసించిన భారతీయ జనతా పార్టీలో అంచలం చెలుగా ఎదిగి శాసనసభ్యుడిగా, బిజెపి శాసనసభ పక్ష నాయకు డిగా పనిచేసిన అనుభవం ఉంది. రెండు పర్యాయాలు రాష్ట్ర బిజెపి అధ్యక్షుడిగా పని చేసిన డాక్టర్ కే లక్ష్మణ్ పార్లమెం ట్ స్టాండింగ్ కమిటీ కన్వీనర్ గా ఉన్నారు. ఓబీసీ సెల్ జాతీయ కన్వీనర్ గా కొనసాగుతున్న డాక్టర్ కె లక్ష్మణ్ పలు రాష్ట్రాల్లో పర్య టిస్తూ ఓబీసీలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వానికి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. విశేష అనుభవాన్ని గడించిన డాక్టర్ కే లక్ష్మణ్ సీఎం రేసులో ఉండే అవకాశం ఉంది.

### నేను పోటీలో ఉన్నా దామోదర రాజనర్సింహ



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి దళితున్ని సీఎం చేస్తే నేను సైతం పోటీలో ఉన్నాను అంటున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ఉపముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహ. నిరంతరం ప్రజా సమస్యల కోసం పోరాటం చేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కాలేశ్వరం ప్రాజెక్టులో భాగంగా మల్లన్న సాగర్ ప్రాజెక్టును తీవ్రంగా వ్యతిరేకించి భూ నిర్వాసితుల తరఫున పోరాటం చేసిన దామోదర రాజనర్సింహ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఎట్టి పరిస్థితుల్లోనైనా తాను పోటీల్లో ఉంటానని స్పష్టం చేస్తున్నారు.

### సైలెంట్‌గా ప్లాన్ చేస్తున్న కోమటిరెడ్డి..



ఇక ఈ రేసులో ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి కూడా ఉన్నారు. పైకి ఆశ లేనట్లే ఉంటున్నారు కానీ లోపల మాత్రం తనకు సీఎం ఛాన్స్ వస్తుందని భావిస్తున్నారు. అందుకు తగ్గట్లుగా అధిష్టానం దగ్గర సైలెంట్గా తన ప్రణాళికలు అమలుచేస్తున్నారు. వీరితో పాటు బీసీ నేతలైన మధుయాష్కీ, పొన్నం ప్రభాకర్ వంటి నేతలు కూడా సీఎం పదవి ఆశిస్తున్నారు. అసలు కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందా? వస్తే సీఎం కుర్చీ ఎవరికి దక్కుతుంది? అనే ఉత్కంట వీడాలంటే డిసెంబర్ 3వ తేదీన వచ్చే ఫలితాల వరకు వేచి చూడాల్సిందే

### వీరు కూడా



తనకు సీఎం అర్హతలు ఉన్నాయన్న డీకే అరుణ ఇప్పటికే తెలంగాణ బీజేపీ నేతలు ఈ ఏడాదిలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఒక్కొక్కరుగా తమ మనసులో ఉన్న మాటను బయట పెడుతున్నారు. నేను సీనియర్ ని అంటే నేను సీనియర్ ని అని చెబుతూ సీఎంగా తనకు అవకాశమిస్తే బాగుంటుందన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ, మాజీ మంత్రి ఈటల రాజేందర్ తదితరులు చేస్తున్న వ్యాఖ్యలు బీజేపీ శ్రేణుల్లో ఆసక్తికర చర్చకు కారణమయ్యాయి. డీకే అరుణ గతంలో పదేళ్లు మంత్రిగా తాను పని చేశానని, సీఎం కావడానికి కావలసిన అన్ని అర్హతలు ఉన్నాయి అని వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో అధికారం చేపట్టక ముందే బిజెపి నాయకులు సీఎం అభ్యర్థి నేనంటే నేనే అంటూ చేసుకుంటున్న ప్రచారం పార్టీ శ్రేణుల్లో ఆసక్తికర చర్చకు కారణంగా మారింది.

### వీళ్ల పేర్లు కూడా...



ఇది అదీ కాదనుకుంటే సీతక్క కు ఛాన్స్ ఇచ్చే అవకాశాలు కూడా లేకపోలేదు. సీతక్క మావోయిస్టుగా ఉండి ప్రజాసేవలోకి వచ్చారు. ఆమె పేరు కూడా ప్రముఖంగానే వినపడుతుంది. రాహుల్ గాంధీ కూడా తన భారత్ జోడో పాదయాత్రలోనూ, మొన్న ములుగు వచ్చినప్పుడు ఆమెకు ప్రత్యేకంగా గుర్తించడం వల్ల ఈ చర్చ మొదలయింది. మరోవైపు బీసీ అభ్యర్థిగా మధుయాష్కి గౌడ్ పేరు వినపడుతుంది. ఆయన ఎల్.బి. నగర్ నియోజకవర్గం నుంచి బరిలో ఉన్నారు. రాహుల్ గాంధీకి సన్నిహితుడిగా పేరు. రెండు సార్లు ఆయన పార్లమెంటు సభ్యుడిగా ఎన్నికయ్యారు. కాంగ్రెస్ పార్టీకి నమ్మకమైన నేతగా గుర్తింపు పొందారు. ఆయన కూడా చివరి క్షణం వరకూ తన పేరు ఖరారయ్యేందుకు కృాఎషి చేస్తారన్నది వాస్తవం. మైనారిటీల కోటాలో షబ్బీర్ ఆలీ పేరు కూడా బాగానే వినిపిస్తుంది.

### ఎస్సీ కి అవకాశం కల్పిస్తే వినిపిస్తున్న భట్టి విక్రమార్క పేరు



సీఎం పదవి రేసులో సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క పేరు కూడా ప్రథమంగా వినిపిస్తోంది. పార్టీలో వివాదరహితుడిగా, హుందాగా వ్యవహరిస్తారనే పేరుంది భట్టికి. తొలి నుంచి కాంగ్రెస్ పార్టీలోనే ఉండటం, దళిత వర్గానికి చెందిన నేత కావడం తనకు కలిసి వస్తుందని ఆయన భావిస్తున్నారు. రాష్ట్ర నేతలు, జాతీయ నేతల్లో కానీ తనను వ్యతిరేకించే వారు ఉండరు అనే నమ్మకంలో ఉన్నారు భట్టి.

# సూపర్‌స్టార్ కృష్ణ ప్రథమ వర్ధంతి



లెజెండరీ హీరో, సూపర్ స్టార్ కృష్ణ గారి ప్రథమ వర్ధంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. హైదరాబాద్ లోని ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్ లో జరిగిన కార్యక్రమంలో సూపర్ స్టార్ మహేష్ బాబు, నమ్రత శిరోడ్కర్ తో పాటు కృష్ణ గారి కుటుంబ సభ్యులందరూ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, ఎంపీ గల్లా జయదేవ్, నరేష్, సుధీర్ బాబు, మంజుల, అశోక్ గల్లాతో పాటు సినీ, రాజకీయ ప్రముఖులు పాల్గొని సూపర్ స్టార్ కృష్ణ గారికి ఘనంగా నివాళులు అర్పించారు.



ఆర్‌ఎక్స్ 100' సినిమాతో తెలుగు సినిమా పరిశ్రమకు పరిచయమైన కథానాయిక పాయల్ రాజ్పుత్. తెలుగుకు తనను పరిచయం చేసిన అజయ్ భూపతి దర్శకత్వంలో మళ్ళీ ఆమె నటించిన సినిమా 'మంగళవారం'. ఆమెకు జోడీగా 'రంగం' ఫేమ్ అజ్మల్ అమీర్ నటించారు. అజయ్ భూపతికి చెందిన 'ఏ' క్రియేటివ్ వర్క్స్ సంస్థతో కలిసి ముద్ర మీడియా వర్క్స్ పతాకంపై ఎం. సురేష్ వర్మతో కలిసి స్వాతి రెడ్డి గునుపాటి నిర్మించిన చిత్రమిది. నవంబర్ 17న తెలుగు, తమిళ, కన్నడ, హిందీ, మలయాళ భాషల్లో సినిమా విడుదలవుతోంది. ఈ సందర్భంగా పాయల్ మీడియాతో మాట్లాడారు. ఆ విశేషాలు... 'సార్... నాకు ఒక సినిమా ఇవ్వండి. ఒక అవకాశం కావాలి' అని అజయ్ భూపతి వెంట పడ్డాను. 'మంచి క్యారెక్టర్ వస్తే తప్పకుండా ఫోన్ చేస్తా' అని చెప్పారు. చిన్న చిన్న పాత్రలకు నిన్ను తీసుకోలేనని స్పష్టం చేశారు. ఆయనకు నా పొటెన్షియల్, నా ట్యాలెంట్ తెలుసు. ఆయన నుంచి ఫోన్ రాగానే ఓకే చేశా. తెలుగు ఇండస్ట్రీలో ఇది నా టర్నింగ్ పాయింట్, కమ్ బ్యాక్ అవుతుందని ఆశిస్తున్నా. 'మంగళవారం' విడుదలకు ఎంత ఎగ్జైట్ ఫీలవుతున్నానో... అంతే నెర్వస్ కూడా ఉంది. అవుటాఫ్ బాక్స్ సినిమా చేశాం. ఇండియాలో ఈ టైవు క్యారెక్టర్, కథతో ఎవరూ సినిమా చేయలేదు. ఆల్మోస్ట్ 35 మందిని ఆడిషన్ చేసినట్లు ఉన్నారు. అజయ్ భూపతి వెంట పడ్డానని చెప్పాను కదా! మధ్యలో ఫోన్స్ చేసినప్పుడు ఆడిషన్స్ జరుగుతున్నాయని చెప్పేవారు. 'నన్ను ఎందుకు సెలెక్ట్ చేయడం లేదు' ఛాన్స్ ఇవ్వడం లేదు' అని కూడా అడిగా. మీరు మళ్ళీ ఛాన్స్ ఇస్తే నా కెరీర్ కి హెల్ప్ అవుతుందని కూడా చెప్పా. చివరకు, ఆడిషన్స్ చేసి నన్ను సెలెక్ట్ చేశారు.

## ఇండియన్ స్క్రీన్ మీద ఎవరూ చూడని కథ మంగళవారంలో ఉంటుంది

## రోటి కపడా రొమాన్స్ ఫస్ట్ లుక్



హుషారు, సినిమా చూపిస్త మావ, మేం వయసుకు వచ్చాం, ప్రేమ ఇష్క్ కాదల్, పాగల్ వంటి యూత్ ఫుల్ చిత్రాలను నిర్మించిన ప్రముఖ నిర్మాత, లక్కీ మీడియా అధినేత బెక్కెం వేణుగోపాల్.. సృజన్ కుమార్ బొజ్జంతో కలిసి నిర్మించిన చిత్రం రోటి కపడా రొమాన్స్. హర్ష నర్రా, సందీప్ సరోజ్, తరుణ్, సుప్రజ్ రంగా, సోనూ ఠాకూర్, నువ్వేక్ష, మేఘలేఖ, ఖుష్బూ చౌదరి హీరోహీరోయిన్లుగా నటిస్తున్న ఈ చిత్రానికి విక్రమ్ రెడ్డి దర్శకుడు. మంగళవారం ఈ చిత్ర ఫస్ట్ లుక్ని మేకర్స్ విడుదల చేశారు. ఈ ఫస్ట్ లుక్ టైటిల్కి తగ్గట్టే వైవిధ్యంగా ఉంది. ఈ ఫస్ట్ లుక్లో హీరోలు నలుగురు కూర్చుని తీక్షణంగా ఆలోచిస్తున్నారు. కింద ఇసుకలో మరో హీరో కూర్చుని ఉన్నారు.



## డిసెంబర్ 1న ధూత

విక్రమ్ కె కుమార్ దర్శకత్వంలో నార్త్‌స్టార్ ఎంటర్‌టైన్మెంట్ ప్రై.లి బ్యానర్‌పై శరత్ మరార్ నిర్మించిన సిరిస్ 'ధూత'. సూపర్ నేచురల్ సస్పెన్స్ థ్రిల్లర్లో నాగ చైతన్య అక్కినేని ప్రధాన పాత్ర పోషించారు. పార్వతి తిరువోతు, ప్రియా భవాని శంకర్, ప్రాచీ దేశాయ్ ఇతర కీలక పాత్రల్లో నటించారు. ప్రపంచవ్యాప్తంగా 240 దేశాల్లోని ప్రైమ్ మెంబర్స్ కు డిసెంబర్ 1 నుంచి ప్రైమ్ వీడియోలో తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళంలో సిరీస్‌లోని మొత్తం ఎనిమిది ఎపిసోడ్లు ప్రసారం కానున్నాయి.

ముంబైనవంబర్ 15, 2023 భారతదేశంలో అందరూ ఇష్టపడే ఎంటర్ టైన్మెంట్ డెస్టినేషన్ ప్రైమ్ వీడియో, ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న తెలుగు ఒరిజినల్ సూపర్నేచురల్ సస్పెన్స్-థ్రిల్లర్ 'ధూత' ప్రీమియర్ తేదీని ప్రకటించింది. ఈ సిరిస్ కు విక్రమ్ కె. కుమార్ దర్శకత్వం వహించారు. నార్త్ స్టార్ ఎంటర్‌టైన్మెంట్ ప్రై.లి. బ్యానర్‌పై శరత్ మరార్ నిర్మించారు. 'ధూత' నాగ చైతన్య అక్కి నేని నటిస్తున్న తొలి వెబ్ సిరిస్. ఇందులో సక్సెస్ ఫుల్ జర్నలిస్ట్ సాగర్ పాత్రను పోషిస్నారు. తనకి కొన్ని ఊహించిన సంఘటనలు, మిస్టీరియస్ మరణాల, అతీంద్రియ సంఘటనలు ఎదురై, అతని కుటుంబంపై నీడలా వెంటాడుతాయి. ధూత ప్రైమ్ మెంబర్‌షిప్ లేటెస్ట్ ఎడిషన్. ఇండియాలో ప్రైమ్ మెంబర్లు అన్నీ ఒకే మెంబర్షిప్లో కేవలం సంవత్సరానికి ఛ1499కి సేవింగ్, సౌలభ్యం, వినోదాన్ని పొందుతారు.

## హరోం హర దేవిగా మాళవిక శర్మ



పవర్ ఆఫ్ సుబ్రమణ్యం నవంబర్ 22న విడుదల కానుంది. అంతకంటే ముందు సుధీర్ బాబు పాన్ ఇండియా చిత్రం హరోం హర మేకర్స్ ప్రధాన పాత్రలను పరిచయం చేస్తున్నారు. సెహరి ఫేమ్ జ్ఞానసాగర్ ద్వారక ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తుండగా, ఎస్‌ఎస్సి (శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర సినిమాస్) పతాకంపై సుమంత్ జి నాయుడు ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. తాజాగా ఈ చిత్రంలో హీరోయిన్ గా నటిస్తున్న మాళవిక శర్మను దేవిగా పరిచయం చేస్తూ మేకర్స్ ఫస్ట్ లుక్ పోస్టర్ ని విడుదల చేశారు. మాళవిక చీరలో అందంగా, సాంప్రదాయకంగా ఆకట్టుకుంది. ఆమె లార్డ్ సుబ్రహ్మణ్య స్వామి ముందు నిలబడి చిరునవ్వుతో కనిపిస్తోంది.

ఈ సినిమాలో సునీల్ కీలక పాత్ర పోషిస్తుండగా, ఇటీవలే ఆయన క్యారెక్టర్ పోస్టర్ను విడుదల చేశారు. చిత్తూరు జిల్లా కుప్పంలో 1989 నాటి నేపథ్యంలో సాగే హరోం హర కథలో సుధీర్ బాబు కుప్పం యాసలో డైలాగులు పలకనున్నారు. ప్రముఖ సాంకేతిక నిపుణులు ఈ చిత్రానికి పని చేస్తున్నారు. అరవింద్ విశ్వనాథన్ సినిమా సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. చైతన్ భరద్వాజ్ సంగీతం సమకూరుస్తున్నారు.

## అన్వేషి ని ఆశీర్వదించాలని కోరుకుంటున్నాను



విజయ్ ధరణ్ దాట్ల, సిమ్రాన్ గుప్తా, అనన్య నాగళ్ల హీరో హీరోయిన్లుగా రూపొందుతోన్న చిత్రం అన్వేషి. అరుణ శ్రీ ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్పై వి.జె.ఖన్నా దర్శకత్వంలో టి.గణపతి రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ మూవీని నవంబర్ 17న రిలీజ్ చేస్తున్నారు. మంగళవారం జరిగిన ప్రీ రిలీజ్ ఈవెంట్లో చిత్ర నిర్మాత టి.గణపతి రెడ్డి, దర్శకుడు వి.జె.ఖన్నా, హీరో విజయ్ ధరణ్ దాట్ల, హీరోయిన్ సిమ్రాన్ గుప్తాతో పాటు అజయ్ ఘోష్, నాగి పాల్గొన్నారు. ఇంకా అశ్విన్ బాబు, సోహైల్, చైతన్య రావు, సంపూర్ణేష్ బాబు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా.. హీరో అశ్విన్ బాబు మాట్లాడుతూ సాధారణంగా దర్శకుడిని కెప్టెన్ ఆఫ్ ది షిప్ అంటుంటారు. అయితే షిప్ లేకపోతే కెప్టెన్ ఉండరు. అలాంటి షిప్ ఎవరంటే నిర్మాతే. అన్వేషి సినిమా విషయానికి వస్తే గణపతి రెడ్డిగారు షిప్ అయితే, వి.జె.ఖన్నాగారు కెప్టెన్. ఇందులో యాక్ట్ చేసిన విజయ్, సిమ్రాన్ గుప్తా సహా నటీనటులు, సాంకేతిక నిపుణులకు అభినందనలు. నవంబర్ 17న అన్వేషి సినిమాను చూసి ప్రేక్షకులు ఆదరించాలని కోరుకుంటున్నాను. గణపతి రెడ్డిగారితో రాబోయే రోజుల్లో నేను కూడా సినిమా చేయబోతున్నాను. ప్యాషనేట్ ప్రొడ్యూసర్. అరుణశ్రీ బ్యానర్ మేకింగ్లో వారి టేస్ట్ తెలుస్తుంది. హారర్ కామెడీ జోనర్లో రాబోతున్న అన్వేషి ప్రేక్షకులను అలరిస్తుందని భావిస్తున్నాను అన్నారు.



## నాకు పెద్ద ఎమోషనల్ జర్నీ

విక్రాంత్ ఈ సినిమాతో హీరోగా నటిస్తూ దర్శకత్వం వహించిన సినిమా స్పార్క్ లైఫ్. మెహరీన్, రుక్సర్ థిల్లాన్ హీరోయిన్స్. ఈ చిత్రానికి కథను అందిస్తూ స్క్రీన్ ప్లేను అందించారు విక్రాంత్. డెఫ్ ఫ్రాగ్ ప్రొడక్షన్స్ బ్యానర్పై లీల ఈ చిత్రాన్ని నిర్మించారు. నవంబర్ 17న ఈ చిత్రం రిలీజ్ అవుతుంది. మంగళవారం ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ హైదరాబాద్లో జరుగుతుంది. ఈ సందర్భంగా... పీపుల్ మీడియా టి.జి.విశ్వప్రసాద్ మాట్లాడుతూ విక్రాంత్ నాకు మూడు నాలుగు నెలల నుంచి పరిచయం. మొదటి సినిమాతోనే విక్రాంత్ చేసిన రిస్క్, ఎక్స్పెరిమెంట్ నాకు ఎంతో నచ్చింది. తనకు సినిమాపై మంచి అవగాహన ఉంది. భవిష్యత్తులో తను మరిన్ని సినిమాలు చేస్తారని అనుకుంటున్నాను అన్నారు. నిర్మాత లీల మాట్లాడుతూ నాకు ముందు సినిమా గురించి అవగాహన లేదు. ప్రారంభంలో నేను డే అండ్ నైట్ సెట్స్లోనే ఉండేదాన్ని. ప్రాసెస్ అర్థం చేసుకున్న తర్వాత రిమోట్ కూడా హ్యాండిల్ చేయవచ్చునని ట్రై చేశాను. వర్కవుట్ అయ్యింది. నాకు నా టీమ్ కూడా సపోర్ట్ చేసింది. సుహాసిని, నాజర్, మెహరీన్, రుక్సర్ సహా అందరూ సపోర్ట్ చేశారు. టీమ్లోని ప్రతీ ఒక్కరూ నా మూవీ అని భావించి స్పార్క్ మూవీ చేశారు. సినిమా చూశాను. చాలా బాగా వచ్చింది. నవంబర్ 17న రిలీజ్ అవుతున్న సినిమా అందరికీ నచ్చుతుంది అన్నారు.

## అథర్వ బాక్సాఫీస్ వద్ద విజయాన్ని సాధించాలి



సస్పెన్స్, క్రైమ్ జానర్లో అన్ని రకాల ఎమోషన్స్తో తెరకెక్కించిన చిత్రం అథర్వ. నూతలపాటి నరసింహం, అనసూయమ్మ సమర్పణలో పెగ్గో ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్పై ఈ చిత్రం రూపొందుతోంది. ఈ సినిమాలో కార్తీక్ రాజు, సిమ్రాన్ చౌదరి, ఐరా హీరోహీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ మూవీకి మహేష్ రెడ్డి దర్శకత్వం వహిస్తుండగా సుభాష్ నూతలపాటి నిర్మిస్తున్నారు. విజయ, ఝాన్సీ ఎగ్జిగూటివ్ ప్రొడ్యూసర్గా వ్యవహరిస్తున్నారు. డిసెంబర్ 1న ప్రేక్షకుల ముందుకు రాబోతోన్న ఈ మూవీ ట్రైలర్ను బుధవారం రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమానికి దర్శకుడు శశి కుమార్ తిక్కా, హీరో చైతన్య రావులు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. శశి కిరణ్ తిక్కా మాట్లాడుతూ.. అథర్వ నుంచి జావెద్ అలీ పాడిన పాటను నేను ఎప్పుడూ వింటూనే ఉంటాను. ఆ పాట తప్పా నాకు ఇంకేమీ తెలియదు. ట్రైలర్ ఇప్పుడే చూశాను.

## కోటబొమ్మాళి పీఎస్ ఫ్రెష్ ఫీలింగ్



రాహుల్ విజయ్, శివాని రాజశేఖర్ లీడ్ రోల్స్లో శ్రీకాంత్, వరలక్ష్మి శరత్ కుమార్ కీలకపాత్రలు పోషించిన చిత్రం కోట బొమ్మాళి పీఎస్. అర్జున ఫల్గుణ ఫేమ్ తేజ మార్ని దర్శకత్వంలో గీతా ఆర్ట్స్ 2 బ్యానర్పై బన్నీ వాస్, విద్యా కొప్పినీడి నిర్మించారు. నవంబర్ 24న సినిమా విడుదలవుతున్న సందర్భంగా శివాని రాజశేఖర్ మీడియా మిత్రులతో ఈ విధంగా ముచ్చటించారు. 'ఆర్టికల్ 15' తమిళ్ రీమేక్ లో నా నటన చూసి తేజ నాకు ఈ కథ చెప్పారు. అందులో ట్రైబల్ అమ్మాయి పాత్ర పోషించాను. ఇందులోనూ అలాంటి తరహా పాత్ర కావడంతో ఆయన నన్ను సంప్రదించారు. నాయట్టు చిత్రానికి రీమేక్ అయినా తెలుగు ప్రేక్షకులకు అర్థమయ్యేలా ఎన్నో మార్పులు చేశారు. షూటింగ్ మొదలయ్యాక సినిమాపై నాకు మరింత కాన్ఫిడెన్స్ వచ్చింది.

ఈ సినిమా కోసం శ్రీకాకుళం స్లాంగ్ కూడా నేర్చుకున్నా. ఈ ఆఫర్ వచ్చిన తర్వాత ఒరిజినల్ వెర్షన్ చూశాను. విలేజ్‌లో కనిపించే లేడీ పోలీస్ కానిస్టేబుల్ పాత్రలో నటించాను. మా ఫ్యామిలీలో తాతగారు పోలీస్ కావడం.. అలాగే నాన్నగారు చాలా చిత్రాల్లో పోలీస్ ఆఫీసర్‌గా నటించడంతో వారి నుంచి తెలియకుండానే ఎన్నో విషయాలు నేర్చుకున్నా. ఈ సినిమా విషయంలో నా గెటప్ కోసం నాన్నగారు కూడా కొన్ని సలహాలు సూచనలు చేశారు.

ఈ పాట ఇంత వైరల్ కావడం చాలా హ్యాపీగా ఉంది. ప్రతి ఆర్టిస్ట్ కి తన సినిమా బాగుండాలి.. సినిమాలోని పాటలు సక్సెస్ అవ్వాలని కోరిక ఉంటుంది. నాకు ఈ పాటతో ఆ హ్యాపీనెస్ వచ్చింది. ఈ సాంగ్ వల్ల నాకు మరింత గుర్తింపు వచ్చింది. ఎక్కడికి వెళ్లినా ఈ పాట గురించే మాట్లాడుతున్నారు. అసలు లింగిడి పాట వల్లే కోటబొమ్మాళి సినిమాకు మంచి బజ్ వచ్చింది. ఇంతలా ఈ పాటను జనాల్లోకి తీసుకెళ్లిన మ్యూజిక్ డైరెక్టర్‌కి స్పెషల్ థాంక్స్. ఒరిజినల్ క్యారెక్టర్స్‌తో నేను ఎక్కువగా ఇన్వాల్వ్ అవ్వను. సినిమాగా చూసి వదిలేస్తాను అంతే తప్ప వారిని ఫాలో అవ్వను ఎందుకంటే.. ఇమిటేషన్ ఉండ కూడదని అనుకుంటా. అయినా ఆ చిత్రానికి ఈ సినిమాకి చాలా తేడా ఉంటుంది. ఒరిజినల్ చూసి నవారు కూడా ఈ సినిమాను ఫ్రెష్ గా ఫీల్ అవు తారు. అలా అని ఒరి జినల్ సోల్ కు ఏ మాత్రం తక్కువ ఉండదు. ఈ చిత్రాన్ని మా టీమ్ అంతా ముందు నుంచి రీమేక్ అని నమ్మలేదు.

## స్పార్క్ ఒక కొత్త ఎక్స్‌పీరియన్స్



విక్రాంత్ హీరోగా నటిస్తూ దర్శకత్వం వహించిన సినిమా స్పార్క్ లైఫ్. మెహరీన్, రుక్సర్ థిల్లాన్ హీరోయిన్స్. ఈ చిత్రానికి కథను అందిస్తూ స్క్రీన్ ప్లేను అందించారు విక్రాంత్. డెఫ్ ఫ్రాగ్ ప్రొడ క్షన్స్ బ్యానర్పై లీల ఈ చిత్రాన్ని నిర్మించారు. నవంబర్ 17న ఈ చిత్రం రిలీజ్ అవుతుంది. ఈ సందర్భంగా హీరోయిన్ మెహరీన్ మీడియా ప్రతినిధులతో ప్రత్యేకంగా మాట్లాడారు.. కొత్తవాళ్లు, ఎక్స్పీరియెన్స్డ ఆర్టిస్టులతో కలిసి పని చేసే క్రమంలో చాలా విషయాలు నేర్చుకుంటాం. స్పార్క్ సినిమాతో హీరోగా, దర్శకుడిగా పరిచయం అవుతున్న విక్రాంత్ .. నాతో కలిసి నటించాలనుందంటూ చెప్పారు. అలాగే మూవీ స్క్రిప్ట్ విన్నాను, నచ్చింది. విక్రాంత్గారు స్పార్క్ మూవీ కోసం చేసిన రీసెర్చ్ నన్ను ఆకట్టుకుంది. నా పాత్ర, లుక్ కొత్తగా ఉంటుందని చెప్పారు. నేను ఇంకా సినిమా చూడలేదు. కానీ.. పాటలు చూశాను. నా లుక్, పాటలను తెరకెక్కించిన విధానం నన్నెంతో ఆకట్టుకుంది. విక్రాంత్ తను చెప్పిన మాటను నిలబెట్టుకున్నారని అర్థమైంది. స్పార్క్ మూవీలో నేను లేఖ పాత్రలో కనిపిస్తాను. ఎంతో ఇంపార్టెన్స్ ఉన్న రోల్ నాది. సినిమా నాతోనే స్టార్ట్ అవుతుంది. నాతోనే ఎండ్ అవుతుంది. ఇలాంటి థ్రిల్లర్లో నటించటం నాకు కూడా కొత్తగా అనిపించింది. ప్రతీ మనిషి జీవితంలో ఉన్నతి స్థాయికి ఎదగాలనే కలలు కంటుంటారు. నేను కూడా అంతే. కన్న కలలను నిజం చేసుకునే క్రమంలోనే ఎవరైనా ముందుకు వెళతారు. నేను కూడా అంతే. ఈ సినిమాలో నేను చేసిన లేఖ పాత్ర కూడా అలాగే ఉంటుంది. అందుకనే నేను కనెక్ట్ అయ్యాను.

## ఆమ్నా అందాల విందు



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044